ప్రజా
# రిపబ్లిక్
ప్రతి అక్షరం ప్రజల కోసం
RNI No:/2023/87888

Published From Nandyal : Cerculated in Nandyal,Kurnool,Kadapa,tirupathi,Prakasam, Krishna,Guntur,Nellore and All Distircts

సంపుటి - 02 సంచిక -23 పేజీలు - 08 వెల - 06/- సోమవారం 5 మే 2025

## దేశవ్యాప్తంగా ముగిసిన నీట్

- పేపర్ టఫ్ గా వచ్చిందంటున్న విద్యార్థులు!
- దేశవ్యాప్తంగా, విదేశాల్లో నీట్ యూజీ 2025 పరీక్ష విజయవంతం
- 548 భారతీయ నగరాలు, 14 విదేశీ నగరాల్లోని 5,453 కేంద్రాల్లో నిర్వహణ
- సుమారు 20.8 లక్షల మందికి పైగా అభ్యర్థులు హాజరు
- పరీక్షల పారదర్శకతకు ప్రభుత్వ విభాగాల సమన్వయంతో కట్టుదిట్టమైన చర్యలు
- ఫిజిక్స్ కష్టంగా, బయాలజీ సులభంగా ఉందని అభ్యర్థుల ప్రాథమిక స్పందన



2లో

## ప్రసవించిన సంక్షేమ హాస్టల్ విద్యార్థిని ?

- అర్ధరాత్రి వేల హాస్టల్లో
- విద్యార్థినికి తీవ్ర కడుపునొప్పి
- హాస్పిటల్ కి తరలించిన హాస్టల్ సిబ్బంది
- హాస్పిటల్లో మగ బిడ్డకు జన్మనిచ్చిన డిగ్రీ
- మొదటి సంవత్సరం విద్యార్థిని
- తల్లిదండ్రులకు సమాచారం
- అందించిన హాస్టల్ సిబ్బంది
- లభ్యం కానీ శిశువు ఆచూకీ ?



8లో

## జగన్ హెలికాప్టర్ ఘటన...
## 10 మంది వైసీపీ కార్యకర్తల అరెస్ట్



- గత నెల 9న పాపిరెడ్డిపల్లి వచ్చిన జగన్
- జగన్ హెలికాప్టర్ వద్దకు దూసుకువచ్చిన కార్యకర్తలు
- హెలికాప్టర్ ధ్వంసం!
- సీసీటీవీ ఫుటేజ్ ఆధారంగా నిందితులను గుర్తించినట్లు పోలీసుల వెల్లడి

**అమరావతి మే 04( రిపబ్లిక్ న్యూస్) :** మాజీ ముఖ్యమంత్రి, వైసీపీ అధినేత వైఎస్ జగన్ గత నెల శ్రీ సత్యసాయి జిల్లా పర్యటన సందర్భంగా చోటుచేసుకున్న హెలికాప్టర్ ధ్వంసం ఘటనకు సంబంధించి 10 మంది వైసీపీ కార్యకర్తలను పోలీసులు తాజాగా అరెస్ట్ చేశారు. అరెస్టయిన వారిలో ఒక స్థానిక వైసీపీ ప్రజాప్రతినిధి కూడా ఉన్నట్లు సమాచారం.పోలీసులు అరెస్ట్ చేసిన నిందితులకు ధర్మవరం ఆసుపత్రిలో వైద్య పరీక్షలు నిర్వహించారు. అనంతరం వారిని మేజిస్ట్రేట్ ముందు హాజరుపరచనున్నారు

## అకాల వర్షం
# తీరని నష్టం



### 8 మంది దుర్మరణం
### వేల ఎకరాల్లో మామిడి, వరికి నష్టం

- మండు వేసవిలో భారీ వర్షంతో సర్వత్రా అతలాకుతలం
- దెబ్బతిన్న అరటి, బొప్పాయి, కొబ్బరి, మొక్కజొన్న
- పిడుగులు పడి ఆరుగురు మృత్యువాత
- చెట్టు కూలి ఓ బాలుడు, విద్యుదాఘాతంతో మరొకరు
- విద్యుత్ స్తంభాలు విరిగి సరఫరాకు అంతరాయం
- విజయవాడ, కాకినాడల్లో ముంచెత్తిన జోరువాన
- ఉభయ గోదావరి జిల్లాల్లో భారీ నష్టం
- మంత్రుల సమీక్ష.. నేడు, రేపు భారీ వర్షసూచన
- యుద్ధప్రాతిపదికన పునరుద్ధరణ చర్యలు

2లో



# ఆదేశాలివ్వండి

- ప్రధానితో భారత్ ఎయిర్ చీఫ్ మార్షల్ అమర్‌ప్రీత్ సింగ్ భేటీ
- ఢిల్లీలోని ప్రధానమంత్రి నివాసంలో సమావేశం
- ఉగ్రదాడి తర్వాత సరిహద్దుల్లో ఉద్రిక్త పరిస్థితులు
- నెలకొన్న నేపథ్యంలో ఈ భేటీకి ప్రాధాన్యం





**న్యూఢిల్లీ, మే 04( రిపబ్లిక్ న్యూస్) :**పహల్గాం ఉగ్రదాడి తర్వాత భారత్-పాకిస్థాన్ దేశాల మధ్య ఉద్రిక్తతలు తీవ్రమవుతున్న తరుణంలో ప్రధాని నరేంద్ర మోదీ సైనికాధికారులతో వరుస భేటీలు నిర్వహిస్తుండటం ప్రాధాన్యం సంతరించుకుంది. తాజాగా ఎయిర్ చీఫ్ మార్షల్ అమర్‌ప్రీత్ సింగ్‌తో ప్రధాని భేటీ అయ్యారు.ఢిల్లీలోని ప్రధాని నరేంద్రమోదీ నివాసంలో ఈ సమావేశం జరిగింది. ఉగ్రదాడికి ప్రతిగా భారత సైన్యం తీసుకుంటున్న చర్యలపై ఈ సమావేశంలో చర్చ జరిగినట్లు తెలుస్తోంది. ఇదిలావుంటే శనివారం భారత నౌకాదళాధిపతి, అడ్మిరల్ దినేష్ కె త్రిపాఠీ కూడా ప్రధానితో సమావేశమయ్యారు. ప్రధాని నివాసానికి వెళ్లి ఆయనను కలిశారు. పహల్గాం ఉగ్రదాడి తర్వాత భద్రతా వ్యవహారాల క్యాబినెట్ కమిటీ కూడా రెండుసార్లు సమావేశమైంది.తొలి భేటీలో భారత్‌కు వ్యతిరేకంగా ఉగ్రవాదులను పెంచి పోషిస్తున్న పాకిస్థాన్‌కు సింధూ జలాల పంపిణీని నిలిపివేయాలని, ఉగ్రదాడికి ప్రతిగా ధీటైన జవాబు చెప్పాలని నిర్ణయించారు. రెండో భేటీలో ఉగ్రవాదులపై చర్యలు తీసుకునేందుకు త్రివిధ దళాలకు పూర్తి స్వేచ్ఛను ఇస్తున్నట్లు ప్రకటించారు. దాడి చేయాల్సిన లక్ష్యాలు, దాడి సమయం త్రివిధ దళాలే నిర్ణయిస్తా యని తెలిపారు.గత శుక్రవారం యుద్ధ సన్నద్ధతలో భాగంగా ఉత్తరప్రదేశ్‌లోని గంగా ఎక్స్‌ప్రెస్‌వేపై వాయుసేన యుద్ధ విమానాల ల్యాండిగ్, టేకాఫ్ విన్యాసాలను నిర్వహించింది. 2019లో పుల్వామా దాడికి ప్రతీకారంగా భారత వాయుసేన పాకిస్థాన్‌లోకి ప్రవేశించి దాడి చేసింది. నాటితో పోల్చుకొంటే రఫేల్ యుద్ధ విమానాలు, ఎస్-400 ఎయిర్ డిఫెన్స్ వ్యవస్థలతో ఐఏఎఫ్ శక్తి గణనీయంగా పెరిగింది.



## భూభారతి రైతులకు
# రక్షణ కవచం..

5వ తేదీ 28 మండలాల్లో భూభారతి..రెవెన్యూ సదస్సుల్లో దరఖాస్తుల స్వీకరణకు ముమ్మర ఏర్పాట్లు..

రెవెన్యూ,హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి..



2లో

# బీసీ కులగణన ఎలా జరగాలి?

**పాములపాడు మే 4రిపబ్లిక్ న్యూస్**

బీసీ కమిషన్ రిజర్వేషన్లకు కొన్ని పరిమితులు ఉన్నాయి. ఇందిరా సాహ్నీ వర్సెస్ యూనియన్ ఆఫ్ ఇండియా కేసులో సుప్రీంకోర్టు తీర్పు (1992) ప్రకారం సాధారణంగా రిజర్వేషన్లు 50 శాతం మించకూడదు. కానీ, కొన్ని సందర్భాల్లో 50 శాతం మించి రిజర్వేషన్లు ఇవ్వవచ్చు. దీనికి కఠిన న్యాయ ప్రమాణాలు పాటించాలి. అసాధారణ పరిస్థితులు ఉన్నప్పుడు మాత్రమే. 50 శాతం పైగా రిజర్వేషన్లు చెల్లుబాటు అవుతాయి. అలాంటి పరిస్థి తులు న్యాయంగా సమర్థించదగినవి కావాలి. అవి గణాంకాల ఆధారంగా నిరూపించాలి. రిజర్వేషన్ల అమలుకు ముందు సంబంధిత సామాజిక వర్గాల స్థితిగతులపై సముచిత గణాంకాలు సేకరించాల్సిన బాధ్యత ప్రభుత్వానిదే.

### కులగణన తప్పనిసరి

వెనుకబడిన వర్గాల స్థితిగతులపై ఖచ్చితమైన గణాంకాలు లేకుండా రిజర్వేషన్లు న్యాయస్థానాలను సమర్థవంతంగా నమ్మించలేవు. రాజ్యాంగం చెప్పిన సామాజిక న్యాయం అందించాలంటే ప్రభుత్వానికి గణాంకాలు తప్పనిసరి.

కులగణన ద్వారా అసాధారణ పరిస్థితులు ఉన్నాయని న్యాయంగా నిరూపించవచ్చు. గణాంక ఆధారాలు సమకూర్చి పాలనా నిర్ణయాలకు న్యాయబద్ధత చూపవచ్చు. అవసరమైతే రిజర్వేషన్లు 50 శాతం మించడానికి న్యాయపరమైన ధృవీకరణ పొందవచ్చు. అందుకే ఇందిరా సాహ్నీ తీర్పులో పేర్కొన్న ప్రక్రియలు పూర్తిగా అనుసరించాలి. జస్టిస్ పుట్టస్వామి తీర్పు ప్రకారం, ప్రభుత్వానికి సామాజిక సంక్షేమం కోసం గణాంకాలు సేకరించే అధికారం ఉందని స్పష్టం చేశారు. సమాజ సంక్షేమం, ప్రజాస్వామ్య పాలన కోసం సేకరించే గణాంకాలు మౌలిక హక్కు లకు వ్యతిరేకం కావు. కులగణన గోప్యత హక్కును ఉల్లంఘించదని న్యాయస్థానం స్పష్టంగా పేర్కొంది.

### 2011 గణనలో లోపాలు

2011లో జరిగిన సామాజిక, ఆర్థిక, కులగణన లో అనేక లోపాలు చోటు చేసుకున్నాయి. గణన విధానంలో స్పష్టత లేకపోవడం, కులాల పేర్లలో తప్పులు రావడం, వృత్తుల గుర్తింపు సరిగా జరగకపో వడం వంటి లోపాలు తలెత్తాయి. డేటా ఖచ్చితంగా లేకపోవడం వల్ల పాలనా నిర్ణయాలలో వాడలేమని 2021లో కేంద్ర ప్రభుత్వం సుప్రీంకోర్టుకు తెలిపింది రూ.5000 కోట్ల ప్రజాధనం ఖర్చు అయినా గణన ఉప యోగకరంగా మారలేదు. 2015లో కేంద్రకేబినెట్ నిర్ణయం తీసుకుని నీతి ఆయోగ్ వైస్ చైర్మన్ అరవింద్ పనగరియా నేతృత్వంలో నిపుణుల కమిటీ ఏర్పాటు చేశారు. ఈ కమిటీకి నిర్దిష్టబాధ్యతలు అప్పగించారు.

స్వాతంత్ర్య భారతదేశ చరిత్రలో తొలిసారి కేంద్ర ప్రభుత్వం 'జనాభా గణన శాఖ (%జవఅంబం ణవజ్భుతీఎవత్%)' ఆధ్వర్యంలో కుల గణనను అధికారికంగా నిర్వహించబోతోంది. 2011లో జరిగిన గణన మాత్రం గ్రామీణాభివృద్ధి, పట్టణాభివృద్ధి శాఖల ద్వారా నిర్వహించడం జరిగింది. ఈసారి కేంద్రం రాజ్యాంగబద్ధంగా. సమగ్రంగా, దేశవ్యాప్తంగా సామాజిక న్యాయానికి మార్గం వేయాలని ముందడుగు వేసింది. దేశవ్యాప్తంగా బీసీ వర్గాలు ఈ నిర్ణయాన్ని హర్షాతిరేకంతో స్వాగతిస్తున్నాయి.

ఇది బీసీల చారిత్రక డిమాండ్లకు న్యాయం చేస్తోంది.



డాక్టర్ బత్తుల సంజీవ రాయుడు
జాతీయ బీసీల కార్యదర్శి

### కులగణన ఎందుకు అవసరం?

దేశజనాభాలో బీసీ, ఓబీసీ వర్గాలు సంఖ్యాపరంగా అత్యధికంగా ఉన్నప్పటికీ, వారికి సంబంధించి ఖచ్చితమైన గణాంకాలు లేవు, విద్య, ఉపాధి, రాజకీయాలు, సామాజిక సంక్షేమం వంటి రంగాల్లో వారికివ్వాల్సిన న్యాయమైన వాటా నిర్ణయించడానికి గణాంకాలు అవసరం. కులగణన ద్వారా సామాజికంగా వెనుకబడిన వర్గాల స్థితిగతులు, అవసరాలు స్పష్టంగా తెలుస్తాయి. దీనిద్వారా ప్రభుత్వ విధానాలు లక్ష్యంగా రూపొందించవచ్చు. ఇది రాజ్యాంగ సమానత్వానికి అవసరమైన తొలిమెట్టు. భారత రాజ్యాంగం ఆర్టికల్ 15 (4), 16(4),340 ద్వారా వెనుకబడిన వర్గాలకు రిజర్వేషన్లు కల్పించేందుకు ప్రభుత్వం అధికారం కల్పించింది. పేర్లు నమోదు అయ్యాయి. ఆ కులాల పేర్లు, ఉపకు లాలు, సమానార్థక పదాలు ఇంటి పేర్లు, వంశాలు, గోత్రాల వివరాలను వర్గీకరించడం, సరిచేయడం, సామాజిక న్యాయ, గిరిజన సంక్షేమ మంత్రిత్వ శాఖలు కమిటీకి సహాయం అందించాల్సి ఉంది. అయితే, ఇతర సభ్యుల ఎంపిక జరగలేదు. కమిటీ ఒక్కసారి కూడా సమావేశం కాలేదు. చర్యలు నిలిచి పోయాయి. 2018లో హోంమంత్రి రాజ్నాథ్ సింగ్ 2021 జనగణనలో ఓబీసీ గణన నిర్వహిస్తామని ప్రకటించారు. 25 లక్షల మంది ఎన్యూమరేటర్లకు శిక్షణ ఇచ్చారు. కానీ, కరోనా కారణంగా జనగణన వాయిదా పడింది.

### ప్రత్యేక బీసీ మంత్రిత్వ శాఖ అవసరం

ప్రస్తుతం కేంద్ర ప్రభుత్వం ప్రకటించినవిధంగానే వచ్చే జనాభా గణనతోపాటు కులగణన కూడా చేపట్టనుంది. ఇది బీసీల సామాజిక న్యాయ సాధనలో కీలక ముందడుగు తప్పిదాలు జరగకుండా ముంద స్తుచర్యలు తీసుకోవాలి. 2011లో జరిగిన లోపాలు పునరావృతం కాకూడదు. దీనికి సంబంధించి ముఖ్యమైన చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉంది. ప్రశ్నాపత్రం స్పష్టంగా ఉండాలి. పద్ధతుల రూపక ల్పన నిపుణుల సూచనలతో జరగాలి. ఎన్యూమరేటర్లకు గైడ్ పుస్తకం అందించాలి. శిక్షణ అన్ని రాష్ట్ర భాషల్లో ఇవ్వాలి. ప్రత్యేక సాఫ్ట్వేర్ లేదా మొబైల్ యాప్ ద్వారా సమాచారం నమోదు చేయాలి. పారదర్శకత పాటించాలి. జనాభా గణన ప్రస్తుతం హోంమంత్రిత్వ శాఖ అధీనంలో ఉంది. కులగణన ప్రత్యేకత దృష్ట్యా బీసీ మంత్రిత్వ శాఖ అవసరం ఉంది. రాష్ట్రాల మధ్య సమన్వయం, గణన పర్యవేక్షణ, ప్రజలకు సమాచారం అందించడం, నిధుల కేటాయింపు తదితర బాధ్యతలు ఈ శాఖకు అప్పగించాలి. జాతీయ నిపుణుల కమిటీ అవసరం కూడా ఉంది. ఈ కమిటీలో రాష్ట్ర బీసీ కమిషన్ల మాజీ చైర్మ న్లు, సామాజిక శాస్త్రవేత్తలు, ఆర్థిక నిపుణులు, ఎన్ ఎస్ఓ, రిజిస్ట్రార్ జనరల్, నీతి ఆయోగ్ నిపుణులు, న్యాయవేత్తలు సభ్యులుగా ఉండాలి. నిపుణుల కమిటీకి ప్రత్యేక బాధ్యతలు అప్పగించాలి. ప్రశ్నా పత్రాల రూపకల్పన, కులాల పేర్ల ప్రామాణికత, తప్పుల్లేనిడేటా సేకరణకు మార్గదర్శకత్వం ఇవ్వడం. ఈసారి కులగణన చట్టబద్ధంగా, శాస్త్రీయంగా, ప్రజల అవసరాలకు అనుగుణంగా జరగాలి. బీసీ మంత్రిత్వ శాఖ. నిపుణుల కమిటీ, ఆధునిక సాంకేతిక మద్దతు తో ఇది సామాజిక న్యాయ సాధనగా మారాలి. ఇదే రాజ్యాంగ సమానత్వం. ఇదే ప్రజాస్వామ్య పురోగతి

## నంద్యాల జిల్లా దివ్యాంగుల సంక్షేమ సంఘం నూతన కార్యవర్గం

**- గౌరవాధ్యక్షులుగా డాక్టర్ రవి కృష్ణ. -అధ్యక్షులుగా ఎం.పీ.వి. రమణయ్య, ప్రధాన కార్యదర్శి రామలింగం**

**దివ్యాంగుల సమస్యల పరిష్కారం కోసం నిరంతర కృషి చేస్తాం: డాక్టర్ రవి కృష్ణ**

**నంద్యాల మే 4( రిపబ్లిక్ న్యూస్) :**

నంద్యాల జిల్లా దివ్యాంగుల సంక్షేమ సంఘం నూతన కార్యవర్గాన్ని ఆదివారం ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. దివ్యాంగుల సంక్షేమ సంఘం కార్యాలయంలో జరిగిన సమావేశంలో గౌరవాధ్యక్షులుగా డాక్టర్ గుర్రాల రవికృష్ణ,గౌరవ సలహాదారుగా వెదుర్ల రామచంద్రరావు,అధ్యక్షులుగా ఎం.పీ.వి. రమణయ్య,ప్రధాన కార్యదర్శిగా రామలింగం, కోశాధికారిగా రామకృష్ణ, సలహా మండలి సభ్యులుగా డాక్టర్ మధుసూదనరావు,ఏ.వి.ఆర్. ప్రసాద్,లాలి స్వామి, షేక్షావలి రెడ్డి,ప్రోగ్రాం కోఆర్డినేటర్ గా హనీఫ్ ఖాన్, ఉపాధ్యక్షులుగా సుబ్బారెడ్డి, వెంకటరావు, ఆవుకు రంగడు, రంగస్వామి సంయుక్త కార్యదర్శులుగా ఇంతియాజ్,మధు కుమార్, వీరభరతుడు,మహిళా విభాగం కన్వీనర్ గా కళ్యాణి, ఉద్యోగస్తుల విభాగం కన్వీనర్ గా రామ కిషోర్ వీరితో పాటు కార్యవర్గ సభ్యులుగా చలపతి,శ్రీనివాసులు, దుర్గారావు,కిరణ్ కుమార్,నబిరసూల్ లను ఎన్నుకోవడం జరిగింది.

ఈ సందర్భంగా జరిగిన కార్యవర్గ సమావేశంలో దివ్యాంగుల సమస్యలపై విస్తృతంగా చర్చించారు. గౌరవ అధ్యక్షులు డాక్టర్ రవి కృష్ణ, అధ్యక్షులు రమణయ్య మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం దివ్యాంగుల పెన్షన్ మూడు వేల నుండి ఆరు వేలకు పెంచినందుకు,దివ్యాంగ క్రీడాకారులకు ఉద్యోగ విద్యా అవకాశాలలో స్పోర్ట్స్ కోటాలో చేర్చినందుకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కు ధన్యవాదాలు తెలిపారు.అర్హత ఉన్న దివ్యాంగులకు కొత్త పెన్షన్లు మంజూరు చేయాలని, ఇంటి స్థలాలు,ఇండ్లు కేటాయించేటప్పుడు దివ్యాంగులకు ప్రాధాన్యత ఇవ్వాలని, కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు,స్థానిక సంస్థలు తమ బడ్జెట్ లో విధిగా ఐదు శాతం దివ్యాంగుల సంక్షేమానికి వినియోగించాలని, ప్రభుత్వ కార్యాలయాలు, పబ్లిక్ స్థలాలలో దివ్యాంగుల సౌకర్యం కోసం రాంపులు ఏర్పాటు చేయాలని, అంత్యోదయ కార్డులు అర్హత కలిగిన దివ్యాంగులకు మంజూరు చేయాలని, దివ్యాంగుల స్వయం సహాయక గ్రూపులు ఏర్పాటు చేసి స్వయం ఉపాధి అవకాశాలు పెంచాలని, దివ్యాంగులలో అవసరమైన వారికి మూడు చక్రాల సైకిళ్లు, స్కూటర్లు, చక్రాల కుర్చీలు, వినికిడి యంత్రాలు ఇతర ఉపకరణాలు అందజేయాలని కోరారు. కేంద్ర దివ్యాంగుల రక్షణ చట్టంపై పోలీసు మరియు ఇతర ప్రభుత్వ అధికారులకు ప్రభుత్వం అవగాహన కల్పించి దివ్యాంగుల హక్కులను కాపాడాలని విజ్ఞప్తి చేశారు. దివ్యాంగుల హక్కులు, రక్షణ చట్టం పై అవగాహన పెంచడానికి త్వరలోనే సదస్సులు ఏర్పాటు చేస్తామని తెలిపారు.నంద్యాల జిల్లా దివ్యాంగుల సంక్షేమ సంఘం ప్రతినెల అవసరమైన వారికి మందులు పంపిణీ, ప్రత్యేక ఉపకరణాలు అందజేయడం వంటి సేవా కార్యక్రమాలు నిరంతరం కొనసాగిస్తా మన్నారు. దివ్యాంగులు తమ సమస్యల పరిష్కారం కోసం నంద్యాల బాలాజీ కాంప్లెక్ లో ఉన్న నంద్యాల జిల్లా దివ్యాంగుల సంక్షేమ సంఘం కార్యాలయంలో సంప్రదించాలని కోరారు. జిల్లా కార్యవర్గ సమావేశాలు తరచు నిర్వహించి దివ్యాంగుల సమస్యల పరిష్కారం కోసం ప్రణాళిక రూపొందించి అమలు చేస్తామన్నారు. ఈ కార్యక్రమం లో అధిక సంఖ్యలో దివ్యాంగులు, జిల్లా పారా స్పోర్ట్స్ అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.





నంద్యాల జిల్లా దివ్యాంగుల సంక్షేమ సంఘం నూతన కార్య వర్గం తో సమావేశ మైన గౌరవాధ్యక్షులు డాక్టర్ రవి కృష్ణ, అధ్యక్షులు రమణయ్య



## ఇంటర్ విద్యార్థినికి, సింగరేణి ఉద్యోగికి సన్మానం

**- సన్మానించిన ఏఎంసీ చైర్మన్ గుండాటి గోపిక**

**జగిత్యాల జిల్లా ప్రతినిధి,౦**
**మే 04 ( రిపబ్లిక్ న్యూస్)**



జగిత్యాల జిల్లా ఎండపల్లి మండలంలోని అంబారిపేట గ్రామానికి చెందిన దూట లావణ్య-శ్రీనివాస్ దంపతుల కూతురు దూట అక్షయ ఇటీవల తెలంగాణ ఇంటర్ బోర్డు విడుదల చేసిన ఇంటర్మీడియట్ ఫలితాల్లో ఎంపీసీ మొదటి సంవత్సరంలో 470 మార్కులకు గాను 466 మార్కులు సాధించి, రాష్ట్రస్థాయి 3వ ర్యాంక్ సాధించింది. అలాగే గోల్లె శంకరయ్య - లక్ష్మీ దంపతుల కుమారుడు గోల్లె విక్రమ్ సింగరేణిలో మైనింగ్ ఇంజినీర్ గా ఉద్యోగం సాధించాడు. వీరిరువురిని అభినందిస్తూ, అంబారిపేట గ్రామ నేతకాని సంఘం భవనంలో వెల్గటూర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ గుండాటి గోపికా - జితేందర్ రెడ్డి శాలువాతో ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో గ్రామ మాజీ సర్పంచ్ గుండాటి జితేందర్ రెడ్డి, నేతకాని సంఘం అధ్యక్షుడు మోతె సత్యం, సంఘ నాయకులు దర్శనాల నరేష్, బోరకుంట రాజయ్య, సునారికారి కిరణ్, చెరుక కేశవ్, జాడి రాజేశం, దూట సత్యం, మోతే సురేందర్, కాంగ్రెస్ నాయకుడు తనుగుల సత్యనారాయణ గౌడ్, నేతకాని సంఘ నాయకులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.౦

## అంతర్జాతీయ కవి సమ్మేళనానికి దేవులపల్లి రమేశ్ కు ఆహ్వానం

**సిద్దిపేట మే 04( రిపబ్లిక్ న్యూస్) :**



సిద్దిపేట జిల్లా నంగునూరు మండల కేంద్రానికి చెందిన కవి రచయిత దేవులపల్లి రమేశ్ కు హైదరాబాద్ లోఈ నెల 8వ తేదీ న త్యాగరాయ గాన సభ చిక్కడపల్లిలో జరిగే తెలుగు భాషకు పట్టాభిషేకం, మరియు తెలుగు భాషా చైతన్య సమితి, 12వ వార్షికోత్సవం వేడుకలో అంతర్జాతీయ కవి సమ్మేళనం లో తెలుగు బాష అంతర్జాతీయ సదస్సు,లో పాల్గొనాల్సిందిగా వ్యవస్థాపక అధ్యక్షులు పి.బడేసాబ్, సమన్వయకర్త డాక్టర్ వి. జయప్రకాష్, కవి సమ్మేళనం నిర్వాహకులు డా.రాధా కుసుమ తనకు ఆహ్వానం పంపినట్లు దేవులపల్లి రమేశ్ ఒక ప్రకటనలో తెలిపారు. అంతర్జాతీయ స్థాయిలో అవకాశం రావడం చాలా సంతోషకరమని, తెలుగు భాష గొప్పతనం, గురించి కవితా గానం చేస్తున్నట్లు రమేశ్ పేర్కొన్నారు. ఇంతటి మంచి అవకాశం వచ్చినందుకు సంతోషిస్తున్నానని తెలుగు భాష అభివృద్ధి కొరకు కృషి చేస్తానని తెలుగు భాషను కాపాడుకోవాల్సిన ప్రతి తెలుగు వారి మీద ఉందని అన్నారు.

## నేడు కలెక్టరేట్లో "ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక"

**ఉ.9:30 గం.ల నుండి మ.12:30 గం. వరకే పిజిఆర్ఎస్**
**జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా, ఐ.ఎ.ఎస్**

నంద్యాల ప్రతినిధి,
మే 04, రిపబ్లిక్ న్యూస్ :-



నేడు నంద్యాల పట్టణం కలెక్టరేట్ లోని పిజిఆర్ఎస్ హాలులో "ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక" కార్యక్రమం ద్వారా ప్రజల నుండి వినతులు స్వీకరించనున్నట్లు జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రభుత్వ సూచనల మేరకు వేసవి కాలాన్ని దృష్టిలో ఉంచుకొని ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమానికి వచ్చే ప్రజలు ఎవ్వరూ ఇబ్బంది పడకూడదనే ఉద్దేశంతో పిజిఆర్ఎస్ కార్యక్రమాన్ని ఉ.9:30 గం.లకు ప్రారంభించి మ.12:30 గం.లకు పూర్తి చేస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు.ప్రజల నుంచి ఫిర్యాదులు స్వీకరించే "పబ్లిక్ గ్రివియన్స్ రెడ్రెస్సల్ సిస్టం" కార్యక్రమానికి ఈ నెల 05వ తేదీ ఉదయం 9-30 గంటలకు జిల్లాధికారులందరూ హాజరు కావాలని కలెక్టర్ తెలిపారు.లిఅలాగే జిల్లా కేంద్రంతో పాటు మండల, నియోజకవర్గ, డివిజన్ స్థాయిలో కూడ పిజిఆర్ఎస్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ప్రకటనలో పేర్కొన్నారు.

## 13 సంవత్సరాల పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



**ఆదిలాబాద్ జిల్లా మే 04 (రిపబ్లిక్ న్యూస్)**

ఆదిలాబాద్ జిల్లా ఇచ్చోడ మండల కేంద్రంలో స్థానిక ఎస్సార్ కన్వెన్షన్ లో 2011- 2012 సంవత్సరం లో చదివిన పదవ తరగతి విద్యార్థుల ఆదివారం నాడు పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం రజతోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా 13 సంవత్సరాల క్రితం కలిసిన విద్యార్థులంతా తిరిగి తాము చదువుకున్న పాఠశాలలో ఆత్మీయ సమ్మేళనం ద్వారా కలుసుకోవడం ఆనందంగా ఉందని విద్యార్థులంతా సంతోషం వ్యక్తం చేశారు. పాఠశాల దశలో తాము చదువుకున్న పాఠశాలలో ఆడిన ఆటలను మధురస్మృతులను గుర్తు చేసుకున్నారు. విద్యార్థి దశలో కలుసుకున్న తామంతా తిరిగి చాలా కాలం తర్వాత ఒక్కొక్కరు ఒక్కొక్క స్థాయికి ఎదిగి కలుసుకోవడం సంతోషాన్నిచ్చిందని తమకు పాఠాలు బోధించిన గురువులను సన్మానించుకోవడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమం ప్రగతి పాఠశాల కరస్పాండెంట్ సురకంటి వెంకట్ రెడ్డి ప్రధానోపాధ్యాయుడు ప్రవీణ్ ,గురువులు, ధర్మన్న, రాజేశ్వర్, గణేష్, రాజేష్, ఏక్నాథ్, లక్ష్మణ్,నిజాముద్దీన్, పూర్వ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# పిడుగు పడి దంసమైన ఇల్లు

## తృతిలో తప్పిన పెను ప్రమాదం

**మే 4 కాకినాడ జిల్లా ప్రతినిధి రిపబ్లిక్ న్యూస్**

కాకినాడ జిల్లా యు కొత్తపల్లి మండలం. రమణక్కపేటలో ఈరోజు ఉదయం నుంచి ఉరుములు మెరుపులతో కురుస్తున్న కుండ పోత వర్షానికి రమణక్కపేట ఎస్సీ కాలనీకి చెందిన కాటూరి మునలయ్య. %బా/శీ% అప్పయ్య. ఇంటిపైన పిడుగు పడి ఇంటి ముందు సన్ సైడ్ ముక్కలవ్వడంతో బై భ్రాంతులకి గురైన కుటుంబ సభ్యులు. రెక్క ఆడితేనే గాని డొక్కా నిండని బ్రతుకులు మావని కుటుంబ సభ్యులు వాపోయారు. మాజీ ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి అయంలో ఇచ్చిన ఇల్లు అని తెలియజేశారు లేకుంటే ఉండడానికి పూరిగుడిసి కూడా లేని పరిస్థితి మాది



అని కుటుంబ సభ్యులు వాపోయారు. పిడుగు పడటంతో సన్ సైడ్ ఒక్కసారిగా కిందపడడం పడడం వల్ల సుమారుగా లక్ష రూపాయలు ఆస్తి నష్టం జరిగిందని కుటుంబ సభ్యులు వాపోయారు. మా యందు దయవుంచి అధికారులు అలాగే నాయకులు న్యాయం చేయాలని తెలియజేశారు



# కూరగాయల షాపు ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథిగా హాజరైన తుమ్మలపల్లి రమేష్

**కాకినాడ జిల్లా ప్రతినిధి మే 4 రిపబ్లిక్ న్యూస్**

తూర్పు గోదావరి జిల్లా గోకవరం మండలం కొత్తపల్లి గ్రామంలో జనసేన పార్టీ యువ నాయకులు గుర్రాల శివ, పాలాటి సూరిబాబు, నూతనంగా అమ్మ ఒడి అనే నామకరణంతో కూరగాయల షాపు ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జగ్గంపేట జనసేన పార్టీ ఇంచార్జ్ తుమ్మలపల్లి రమేష్ పాల్గొని కూరగాయలు షాపును ప్రారంభించారు. ఈ సందర్భంగా జనసేన యువ నాయకులు పాలాటి సూరిబాబు మాట్లాడుతూ తమ ఏర్పాటు చేసిన కూరగాయల షాపు జగ్గంపేట జనసేన పార్టీ ఇంచార్జ్ తుమ్మలపల్లి రమేష్ చేతుల మీదుగా ప్రారంభించడం చాలా సంతోషంగా ఉందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు రాజమంద్రపు నరసింహమూర్తి,గుల్లంపుడి నాగేశ్వరరావు,కోలమూరు భద్రం,పోతుల సూర్యనారాయణ,ఎస్. ఆదినారాయణ, మార్నీడి రంగబాబు,టీ టైం నాని, మాదారపు వీరబాబు, వద్దే ఆనంద్, రాజనాల శ్రీను, గుంటముక్కల చిన్న, కొలమూరు బుజ్జి పలువురు వ్యాపారవేత్తలు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



# నీట్ పరీక్షకు కట్టుదిట్టమైన భద్రత ఏర్పాట్లు పరీక్ష కేంద్రాలను పరిశీలించిన. కర్నూలు అడిషనల్ ఎస్పీ అడ్మిన్ హుస్సేన్ పీరా



**కర్నూలు క్రైమ్ ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ మే 4)**

ఆదివారం మే 4న నీట్ యూజీ- 2025 పరీక్ష సంధర్భంగా కర్నూలు కేంద్రంలోని రాయలసీమ విశ్వవిద్యాలయం, కర్నూలు గవర్నమెంట్ కళాశాల ఫర్ మెన్, సిల్వర్ జూబ్లీ కళాశాల, కర్నూలు ప్రభుత్వ జూనియర్ కళాశాల టౌన్ నీట్ పరీక్ష కేంద్రాలను కర్నూలు అడిషనల్ ఎస్పీ అడ్మిన్ హుస్సేన్ పీరా ఆదివారం పరిశీలించారు. ఈ సంధర్భంగా అడిషనల్ ఎస్పీ అడ్మిన్ హుస్సేన్ పీరా మాట్లాడుతూ కర్నూలు జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా, జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపియస్ ఆదేశాల మేరకు నీట్



పరీక్షకు పకడ్బందీ ఏర్పాట్లు చేశామన్నారు. కర్నూలు జిల్లా కేంద్రంలోని 16 పరీక్షా కేంద్రాల వద్ద నీట్ పరీక్ష కు 200 పైగా పోలీసులను బందోబస్తు విధులకు కేటాయించామన్నారు.

పరీక్షను ప్రశాంతమైన వాతావరణంలో నిర్వహించే విధంగా పోలీసులు పకడ్బందీ తనిఖీలు నిర్వహించి అభ్యర్దులను లోపలికి అనుమతించామన్నారు.

ప్రతి కేంద్రానికి ఒక సిఐ లేదా ఎస్ఐ స్థాయి పోలీసు అధికారిని నియమించడం జరిగిందన్నారు.

ఎలాంటి సంఘటనలు చోటు చేసుకోకుండా పరీక్ష కేంద్రాల వద్ద సీసీ కెమెరాల పర్యవేక్షణలో పకడ్బందీ ఏర్పాట్లు చేశామన్నారు. అడిషనల్ ఎస్పీ తో పాటు కర్నూలు డిఎస్పీ బాబు ప్రసాద్ , సిఐలు ఉన్నారు.





# చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు దూరంగా ఉండండి.

**నేర ప్రవృత్తికి స్వస్తి పలకాలని రౌడీ షీటర్లకు కౌన్సిలింగ్ చేస్తున్న కర్నూలు పోలీసులు.**







**కర్నూలు క్రైమ్ ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ మే 4)**

కర్నూలు జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపియస్ ఆదేశాల మేరకు జిల్లాలో నేరనియంత్రణ , శాంతిభద్రతల పరిరక్షణలో భాగంగా పోలీసు అధికారులు అన్ని పోలీసు స్టేషన్ల పరిధిలలో రౌడీ షీటర్లకు , నేరచరిత్ర గలవారికి , చెడు నడత కలిగిన వ్యక్తులకు కౌన్సిలింగ్ నిర్వహించారు. సత్ప్రవర్తనతో జీవించాలని, నేర ప్రవృత్తికి స్వస్తి పలకాలని, చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు దూరంగా ఉండాలని సూచించారు. చట్ట వ్యతిరేక కార్యకలాపాలలో పాల్గొంటే తప్పనిసరిగా చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని పోలీసు అధికారులు హెచ్చరించారు.

# వాహనాల ద్వారా సేకరించే ఇంటింటి చెత్తను కార్మికులతో సేకరిస్తున్నారు.

**ఇంటింటి చెత్త సేకరించే వాహనాలు, -పారిశుధ్య కార్మికుల సంఖ్యను పెంచాలి.**

**కర్నూలు ప్రతినిధి మే 4 (రిపబ్లిక్ న్యూస్)**

క్లాప్ ఆటోల ద్వారా ఇంటింటి చెత్తను సేకరించే పనిని కార్మికులతో చేయించడం వల్ల పారిశుధ్య కార్మికుల సంఖ్య కొరత ఏర్పడి కాలువలు శుభ్రం చేసే పారిశుధ్య కార్మికులు లేక దుర్వాసనతో పాటు మురికి నీరు రోడ్లపై ప్రవహించడం వల్ల ప్రజలు అనారోగ్యాలకు గురవుతున్నారని చాంబర్ ఆఫ్ కామర్స్ జనరల్ సెక్రెటరీ రత్న ప్రసాద్, జితేంద్ర, పట్టణ పౌర సంక్షేమ సంఘం నాయకులు ఇరిగినేని పుల్లారెడ్డి తెలిపారు. స్థానికుల విజ్ఞప్తి మేరకు ఆదివారం మధ్యాహ్నం పి పి ఎస్ ఎస్ ప్రతినిధి బృందం స్థానికులతో కలిసి పాత బస్టాండు ప్రాంతంలో పర్యటించింది. రెడ్డి ఏజెన్సీ తీసుకున్న రుణాలు సక్రమంగా చెల్లించలేదని టాటా ఫైనాన్స్, ఎస్బిఐ సంస్థలు చెత్త సేకరించే క్లాప్ ఆటోలను సీజ్



చేశారన్నారు. క్లాప్ ఆటో ల స్థానంలో కార్మికులు తోపుడుబండ్ల ద్వారా చెత్తను సేకరిస్తున్నారు. దీనివల్ల కార్మికుల కొరత ఏర్పడి కాలువలు శుభ్రం చేసేవారు. మురికి తో నిండిన కాలువల వల్ల దోమలు, దుర్వాసన వస్తుంది.ఎండాకాలంలో కూడా మురికి నీరు రోడ్లపై ప్రవహించడాన్ని పరిశీలిస్తే పారిశుధ్య సమస్య తీవ్రత ఎంతగా ఉందో అర్ధమవుతుందన్నారు. వర్షం వచ్చినప్పుడు వర్షం నీరు రోడ్లపై ప్రవహిస్తూ రాకపోకలకు ఆటంకంగా ఏర్పడుతుందని తెలిపారు. చెత్త సేకరించే వాహనాలను, పారిశుధ్య కార్మికుల సంఖ్యను పెంచి. క్రమం తప్పకుండా మురికి కాలువలు శుభ్రం చేసి, పారిశుద్యాన్ని మెరుగుపరచాలని కోరారు. ఈ పర్యటనలో ఎం. ఏ .సర్దార్, రిటైర్డ్ సబ్ ఇన్స్పెక్టర్ యస్. ఎం. మొహిద్దీన్ తో పాటు స్థానిక వ్యాపారులు పాల్గొన్నారు.

# డివైడర్‌ను ఢీకొన్న సిమెంటు లారీ... తప్పిన ప్రమాదం



**బనగానపల్లె, మే 04 రిపబ్లిక్ న్యూస్**

కడప జిల్లా నుంచి హైదరాబాద్ కు సిమెంటు లోడ్ తో వెళ్తున్న ఐచర్ లారీ ఆదివారం తెల్లవారుజామున బనగానపల్లె పట్టణంలో MDH హాస్పిటల్ సమీపంలో వద్ద డివైడర్‌ను ఢీకొని బోల్తా పడింది. తెల్లవారుజామున సమయంలో రోడ్డుపై ప్రజలు ఎవరూ లేకపోవడంతో ప్రమాదం తప్పింది. ఈ ఘటనలో డ్రైవర్‌కు నూర్ అహ్మద్ స్వల్ప గాయాలయ్యాయి. సమాచారం అందుకున్న పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని క్రేన్ సహాయంతో ఐచర్ వాహనాన్ని తొలగింపు చర్యలు చేపట్టారు. డ్రైవర్ నిద్రమత్తులో ఉండటం వల్ల ప్రమాదం జరిగిందని భావిస్తున్నారు.



# వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర మైనార్టీ సెల్ ప్రధాన కార్యదర్శిగా నియమితుడైన ఫర్హానా

**ఆత్మకూర్ మే 04: (రిపబ్లిక్ న్యూస్) :**

నా పై నమ్మకం ఉంచి కాంగ్రెస్ పార్టీ మైనార్టీ సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గా నియమించిన రాష్ట్ర పార్టీ అధ్యక్షులు మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి కి హరహణ హృదయపూర్వక ధన్యవాదాలు తెలియ చేస్తున్నానన్నారు నా కష్టాన్ని గుర్తించి నాపై అభిమానంతో ఎంతో నమ్మకంతో రాష్ట్రస్థాయిలో రాష్ట్ర మైనార్టీ సెల్ జనరల్ సెక్రటరీగా పోస్ట్ ఇప్పించి నన్ను నా ప్రాణ సమానమైన శ్రీశైలం నియోజకవర్గం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి మాజీ శాసనసభ్యులు శిల్పా చక్రపాణి రెడ్డి కి హృదయపూర్వక ధన్యవాదాలు, అన్నా నేను మీకు ఎప్పటికీ రుణపడి ఉంటాను, మీ అడుగులో అడుగు వేసి నడుస్తాను, మీరు ఇప్పించిన ఈ పదవికి పూర్తిస్థాయిలో న్యాయం చేసి మీ పేరు నిలబెడతాననని మనస్ఫూర్తిగా తెలియజేస్తున్నాను. రాష్ట్రంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి మైనార్టీలు పూర్తిగా మద్దతు ఇచ్చే విధంగా ముస్లిం మైనార్టీలతో పార్టీని బలోపేతం చేసి పార్టీ గెలుపుకు అనునిత్యం



కృషి చేస్తాను, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ తరపున రాష్ట్ర మైనార్టీలకు ప్రతినిధిగా మైనార్టీ సమస్యలపై అనునిత్యం స్పందిస్తూ ఈ మైనార్టీ వ్యతిరేక కూటమి ప్రభుత్వాన్ని ఎండగట్టి మైనార్టీలకు న్యాయం జరిగే విధంగా పోరాడి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేయడానికి నా శక్తికి మించి కృషి చేస్తాను.అదేవిధంగా నాకు రాష్ట్రస్థాయిలో రాష్ట్ర మైనార్టీ సెల్ జనరల్ సెక్రెటరీగా పదవి రావడానికి కృషి చేసినటువంటి నంద్యాల జిల్లా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పెద్దలు కాటసాని రాంభూపాల్ రెడ్డి , నాకోసం ప్రత్యేకంగా చొరవ చూపినటువంటి ఎమ్మెల్సీ ఇసాక్ భాష కి, కర్నూలు జిల్లా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఎస్వీ మోహన్ రెడ్డి అన్న కి, ఆంధ్ర రాష్ట్రం మాజీ ఉపముఖ్యమంత్రి వర్యులు అంజాద్ భాష కి, నన్ను తన కమిటీ లోకి ఆహ్వానించి స్థానం కల్పించినటువంటి రాష్ట్ర మైనార్టీ సెల్ అధ్యక్షులు ఖాదర్ భాషా కి, , అదేవిధంగా నా శ్రేయోభిలాషి అయినటువంటి మాజీ శాసనసభ్యులు హాఫీస్ ఖాన్ అన్నకి మరియు ఉమ్మడి కర్నూలు, నంద్యాల జిల్లా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి లకు పేరుపేరునా ధన్యవాదాలు తెలియజేశారు

# ఏపీలో వైద్యవిద్య అభివృద్ధికి డా. చంద్రశేఖర్ కృషి చేయాలి

## - మాజీ ఎంపీ టీజీ వెంకటేష్

**కర్నూలు ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ మే 4)**

రాష్ట్రంలో వైద్యవిద్య అభివృద్ధికి హెల్త్ యూనివర్సిటీ వైస్-ఛాన్సలర్ డా. చంద్రశేఖర్ కృషి చేయాలని మాజీ ఎంపీ టీజీ వెంకటేష్ కోరారు. ఎన్టీఆర్ హెల్త్ యూనివర్సిటీ వైస్-ఛాన్సలర్ గా ఇటీవలే నియమితులైన సీనియర్ కార్డియాలజిస్ట్ డా. చంద్రశేఖర్ మాజీ ఎంపీ టీజీ వెంకటేష్ ను ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా టీజీ వెంకటేష్ మాట్లాడుతూ ప్రతిష్టాత్మకమైన హెల్త్ యూనివర్సిటీ వైస్ - ఛాన్సలర్ పదవి కర్నూలుకు చెందిన వైద్యునికి దక్కడం రాయలసీమ వాసులకు గర్వకారణమని అన్నారు. డా. చంద్రశేఖర్ మాట్లాడుతూ తన వృత్తిగత జీవితంలో ప్రతి సందర్భంలోనూ టీజీ వెంకటేష్ ఆశీస్సులు తనకు లభించడం తన అదృష్టమని అన్నారు. ఈ కార్యక్రమంలో కర్నూలు హార్ట్ ఫౌండేషన్ సభ్యులు నాగేశ్వరబాబు, వాసుదేవమూర్తి తదితరులు పాల్గొన్నారు.



# ప్రశాంతంగా నీట్ పరీక్షల నిర్వహణ

**98.10 శాతం విద్యార్థులు హాజరు -జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా**



**కర్నూలు, ప్రతినిధి మే 04(రిపబ్లిక్ న్యూస్)**
జిల్లాలో నీట్ పరీక్ష ప్రశాంతంగా జరిగాయని, 98.10 శాతం విద్యార్థులు నీట్ పరీక్షకు హాజరైనట్లు జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా తెలిపారు.ఆదివారం నగరం లోని సిల్వర్ జూబ్లీ కళాశాల మరియు క్లస్టర్ యూనివర్సిటీ లలో నీట్ పరీక్ష లు జరుగుతున్న తీరును జిల్లా కలెక్టర్ పరిశీలించారు..పరీక్ష నిర్వహణ అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో కర్నూలు నగరం లోని 16 పరీక్షా కేంద్రాల్లో నీట్ పరీక్ష లు నిర్వహించడం జరిగిందన్నారు.. ఈ పరీక్షకు మొత్తం 4466 మంది విద్యార్థులు హాజరు కావలసి ఉండగా, ఇందులో 4381 విద్యార్థులు పరీక్ష కు హాజరు కాగా 85 మంది విద్యార్థులు గైర్హాజరయ్యారని, 98.10 శాతం విద్యార్థులు నీట్ పరీక్ష కు హాజరయ్యారని కలెక్టర్ తెలిపారు.. అన్ని పరీక్ష కేంద్రాల్లో ప్రశాంత వాతావరణంలో పరీక్షలు జరిగినట్లు జిల్లా కలెక్టర్ తెలిపారు..

# రేపు నగరపాలకలో ప్రజా ఫిర్యాదుల స్వీకరణ

**కర్నూల్ ప్రతినిధి మే 04(రిపబ్లిక్ న్యూస్)**
నగరపాలక సంస్థ కార్యాలయంలో సోమవారం ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు కమిషనర్ యస్.రవీంద్ర బాబు ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 10:30 గంటల నుండి కార్యక్రమం ప్రారంభం అవుతుందని, అన్ని విభాగాల అధికారులు అందుబాటులో ఉంటారని తెలిపారు. నగర పరిధిలోని ప్రజలకు తమ కాలనీల్లో ఏవైనా స్థానిక సమస్యలు ఉంటే, లిఖితపూర్వకంగా ఫిర్యాదు చేయవచ్చని, నిర్దేశిత గడువులోపు పరిష్కారం పొందవచ్చని కమిషనర్ ప్రజలకు సూచించారు.



# నేర ప్రవృత్తికి స్వస్తి పలికి సమాజంలో మంచి పౌరులుగా మెలగాలి

**చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు దూరంగా ఉండండి**





**నంద్యాల క్రైం, మే 4, (రిపబ్లిక్ న్యూస్):** జిల్లాలో నేరనియంత్రణ శాంతిభద్రతల పరిరక్షణలో భాగంగా ఆదివారం పోలీసు అధికారులు అన్ని పోలీస్ స్టేషన్ల పరిధిలో నివసిస్తున్న రౌడీ షీటర్లకు ,నేరచరిత్ర గలవారికి ,చెడు నడత కలిగిన వ్యక్తులకు సత్ప్రవర్తనతో జీవించాలని, నేర ప్రవృత్తికి స్వస్తి పలకాలని, చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు దూరంగా ఉండాలని కౌన్సెలింగ్ నిర్వహించారు. అనంతరం ప్రస్తుతం వారు జీవిస్తున్న విధానం, జీవనోపాధికి చేస్తున్న వృత్తులపై ఆరా తీశారు.అసాంఘిక, చట్ట వ్యతిరేక కార్యకలాపాలలో పాల్గొన్న రాదని మీపై నిరంతరం నిఘా ఉంటుందని,పోలీసుల మాటలను వినకుండా చట్ట వ్యతిరేక కార్యకలాపాలలో పాల్గొంటే తప్పనిసరిగా చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని పోలీస్ అధికారులు హెచ్చరించారు.

# నీట్ పరీక్షకు కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు

**ప్రశాంతంగా ముగిసిన నీట్ పరీక్ష.**





**నంద్యాల క్రైం, మే 4, (రిపబ్లిక్ న్యూస్):** మెడికల్ కోర్సులలో, దంత కోర్సులలో ప్రవేశం కోసం భారతదేశంలో నిర్వహించే ఒక ఏకైక ప్రవేశ పరీక్ష నేషనల్ ఎలిజిబిలిటీ కమ్ ఎంట్రన్స్ టెస్ట్ యు.జి - 2025ను పట్టణంలోని బొమ్మలసత్రం వద్ద గల ప్రభుత్వ డిగ్రీ కాలేజ్, ఈఎస్సి ప్రభుత్వ పాలిటెక్నిక్ కాలేజ్, ఎస్.వై.వి.సి.పి ప్రభుత్వ కాలేజ్, ప్రభుత్వ బాలికల హై స్కూల్ నందు జిల్లా ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా ఆదేశాల మేరకు నంద్యాల సబ్ డివిజన్ ఏఎస్పి మంద జావళి ఆల్ఫోన్స్ ఆధ్వర్యంలో ఆదివారం ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ప్రశాంతంగా ముగియడం జరిగింది. అన్ని పరీక్ష కేంద్రాలను నంద్యాల సబ్ డివిజన్ ఏఎస్పి మంద జావళి ఆల్ఫోన్స్ తనిఖీ చేసి నిరంతరం అప్రమత్తంగా ఉండాలని సిబ్బందికి పలు సూచనలు జారీ చేయడం జరిగింది. ప్రతి పరీక్షా కేంద్రం నందు ఒక ఇన్స్పెక్టర్ లేదా సబ్ ఇన్స్పెక్టర్ స్థాయి అధికారులు నియమించడంతోపాటు రెండు బృందాల ద్వారా అనగా అభ్యర్థులు పరీక్షా కేంద్రంలోకి ఆలస్యంగా వెళ్లకుండా ముందుగా వారిని ఫ్రెస్సింగ్ (తనిఖీ)చేయడానికి ఒక బృందాన్ని, పరీక్షా కేంద్రం వెలుపల ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా బృందాన్ని ఏర్పాటు చేయడంతో పాటు పరీక్షా కేంద్రాలపై పర్యవేక్షణ కొరకు ఒక ఏఎస్పీ స్థాయి అధికారిని ఏర్పాటు చేయడం జరిగింది. అభ్యర్థులకు ప్రశాంతమైన వాతావరణంలో పరీక్ష రాసేందుకు పోలీస్ అధికారుల సహాయంతో కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేయడం జరిగింది

# భగవగ్గీత అంటే మంచి మార్గంలో జీవించడం...

**డాక్టర్. శంకర్ శర్మ**

**కర్నూల్లో ప్రతినిధి మే 4 (రిపబ్లిక్ న్యూస్)**
చిన్మయమిషన్ ఆధ్వర్యంలో 18వ చిన్మయ బాలల వేసవి సంస్కార సాధన శిభిరాన్ని కర్నూలు కు చెందిన ప్రముఖ గ్యాస్ట్రో ఎంట్రాలజీ వైద్యులు శంకర్ శర్మ ప్రారంభించారు. నగరంలోని వెంకట రమణ కాలనీలోని చిన్మయమిషన్ లో ఈకార్యక్రమాన్ని గత 18 సంవత్సరాల నుంచి నిర్వహిస్తున్నారు. ఈసందర్భంగా డాక్టర్. శంకర్ శర్మ మాట్లాడుతూ చిన్న పిల్లల్లో ఆద్యాత్మిక ప్రవృత్తిని పెంచేందుకు ఇలాంటి కార్యక్రమాలు ఎంతగానో ఉపయోగపడుతాయని తెలిపారు. సనాతన ధర్మాన్ని కాపాడేందుకు కృషి చేస్తున్న చిన్మయ మిషన్ నిర్వహకులను ఆయన అభినందించారు. సనాతన



ధర్మం ఒక మాతానికి, వర్గానికి చెందినది కాదని అందరూ ఆచరించాల్సిన మంచి మార్గాన్ని సూచించేదే సనాతన ధర్మం అని తెలిపారు. బాల్యం నుంచే సనాతన ధర్మాన్ని ఆచరిస్తే వారు భవిష్యత్తులో ఉన్నతస్థాయిలో ఉంటారన్నారు. భగవగ్గీత విశిష్టతను డాక్టర్. శంకర్ శర్మ చిన్నారులకు తెలియజేశారు.విశ్వం యొక్క రహస్యం భగవగ్గీతలో



చెప్పబడిందన్నారు. భగవగ్గీత ను చదవడం వల్ల పర్యవరణానికి, తోటి మనవులకు కీడు చేయకుండా ఉంటరన్నారు. ఈకార్యక్రమానికి వచ్చిన చిన్నారులను ముఖ్య అతిధి డాక్టర్. శంకర్ శర్మ ఆశీర్వదించారు. ఈకార్యక్రమంలో పూజ్య స్వామిని సుప్రేమానంద సరస్వతి పాల్గొన్నారు.

# పట్టుదలకు ప్రతిరూపం శ్రీ భగీరథ మహర్షి..

**-మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి -శ్రీ భగీరథ మహర్షి జయంతి వేడుకల్లో పాల్గొన్న మంత్రి బీసీ**

**బనగానపల్లె మే 4 (రిపబ్లిక్ న్యూస్)**
శ్రీ భగీరథ మహర్షి పట్టుదలకు ప్రతిరూపమని, తన కఠోర తపస్సుతో గంగను భువికి తీసుకువచ్చిన మహనీయుడని రోడ్లు మరియు భవనాలు పెట్టుబడులు మౌలిక సదుపాయాల శాఖ మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి అన్నారు. ఆదివారం బనగానపల్లె పట్టణంలోని ఆర్టీసీ బస్టాండ్ సర్కిల్ నందు శ్రీ భగీరథ మహర్షి జయంతి వేడుకలలో మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని పూజ నిర్వహించారు. వారికి బనగానపల్లె సగర (ఉప్పర) సేవా సంఘం ఆధ్వర్యంలో నాయకులు ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం మంత్రి బిసి శ్రీ భగీరథ మహర్షి విగ్రహానికి పూలమాలలు వేసి పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సగరుల కులదైవమైన శ్రీ భగీరథ మహర్షి జయంతిని ప్రభుత్వం రాష్ట్ర పండుగగా జరపాలని ప్రకటించిందని అన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కూడా ఈరోజు శ్రీ భగీరథ మహర్షికి అధికారికంగా పూజలు నిర్వహించడం జరిగిందన్నారు. సగర కులస్తులందరూ ఐక్యంగా ఉండి అభివృద్ధి చెందాలని సూచించారు. భగీరథ



ప్రయత్నం అనే మాట కూడా పట్టు వదలని సంకల్పంతో అనుకున్నది సాధించిన శ్రీ భగీరథ మహర్షి వల్లనే వచ్చిందని అన్నారు. శ్రీ భగీరథ మహర్షి తన ముత్తాతలకు స్వర్గ ప్రాప్తి కలిగించేందుకు శివుని గురించి తపస్సు చేయగా పరమశివుడు గంగాదేవిని తన జటాజూటంలో బంధించి భగీరథుని ప్రార్థనతో ఒక పాయను నేలపైకి వదిలాడని అన్నారు. ఆ విధంగా శ్రీ భగీరథ మహర్షి గంగను భూమిపైకి తెచ్చి అందరికీ ఆరాధ్య దైవంగా మారాడని అన్నారు. ఎంతో గొప్ప చరిత్ర ఉన్న శ్రీ భగీరథ మహర్షి జయంతి వేడుకల్లో పాల్గొనడం సంతోషంగా ఉందని అన్నారు. ఇక్ష్వాకు వంశానికి



చెందిన శ్రీరాముని వారసులుగా సగర ఉప్పరులు శ్రీ భగీరథ మహర్షిని తమ కులదైవంగా పూజిస్తున్నారని అన్నారు. సగరుల అభివృద్ధికి తన సహాయ సహకారాలు అందిస్తానని తెలిపారు. ఈ సందర్భంగా మంత్రి బిసి జనార్దన్ రెడ్డికి శ్రీ భగీరథ మహర్షి జ్ఞాపకం అందజేసి శాలువా, పూలమాలతో సత్కరించారు. కార్యక్రమంలో బనగానపల్లె నియోజకవర్గ సగర ఉప్పర సంఘీయులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# పాములపాడు మండలంలోని విత్తనాలు, పురుగుమందులు, ఎరువులు అమ్మే డీలర్లతో సమావేశం నిర్వహించిన ఏవో ఫనీశ్వర్ రెడ్డి

**పాములపాడు మే 4 రిపబ్లిక్ న్యూస్:-**
ఈరోజు పాములపాడులోని, మండల వ్యవసాయ శాఖ కార్యాలయంలో విత్తనాలు పురుగు మందులు, ఎరువులు అమ్మే డీలర్స్ తో వ్యవసాయ శాఖ అధికారి ఫణీశ్వర్ రెడ్డి సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భముగా మండల వ్యవసాయ అధికారి ఫణీశ్వర్ రెడ్డి మాట్లాడుతూ ఎరువులు విత్తనాలు లైసెన్సులు రెన్యువల్ చేసుకోవాల్సిందిగా డీలర్లకు చెప్పడం జరిగింది. ఎరువుల షాప్ బయట ఇటీవలే క్యూఆర్ కోడ్ అతికించి రైతులతో ఆ కోడ్ను స్కాన్ చేసి ఫీడ్బ్యాక్ వచ్చే విధంగా చేయాలని డీలర్లకి



సూచించారు.మండలంలో ఉండే విత్తనాలు, పురుగుమందులు, ఎరువులు అమ్మే షాపుల డీలర్లు ఓఎల్ఎంఎస్ నందు రిజిస్ట్రేషన్ చేసుకోవాల్సిందిగా తెలియజేయడం జరిగింది.డీలర్స్ అందరూ షాపులకు సంబంధించి రిజిస్టర్లు అన్నీ కూడా సక్రమంగా నిర్వహించాలని ఆదేశించారు.అలాగే అనుమతులు కలిగిన పురుగుమందులు విత్తనాలు ఎరువులు కొనుగోలు చేయాలని డీలర్లకు తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో అగ్రికల్చర్ ఏఈఓ-మద్దిలేటి, ఎంపీఈవోలు, పెస్టిసైడ్, ఫెర్టిలైజర్స్ షాప్ యజమానులు పాల్గొనడం జరిగింది.

# మహానందిలో వైభవంగా వైశాఖ శుద్ద సప్తమి వేడుకలు

**- శుద్ధ సప్తమి రోజున పుణ్యస్నానం పుష్కర స్నాన ఫలం**

**- సాక్షాత్తు గంగాదేవి స్నానమాచరించిన రోజు- గంగాదేవికి విశేష ద్రవ్య అభిషేకం**





**మహానంది, మే 4, (రిపబ్లిక్ న్యూస్):**
మహానంది క్షేత్రంలో ఆదివారం వైశాఖ శుద్ధ సప్తమి సందర్భంగా వేడుకలు వైభవంగా జరిగాయి. ఆలయ సహాయ కార్య నిర్వహణాధికారి మధు, సూపరింటెండెంట్ అంబటి శశిధర్ రెడ్డి, టెంపుల్ ఇన్స్పెక్టర్ నాగమల్లయ్య ఆధ్వర్యంలో వేద పండితులు బ్రహ్మశ్రీ చెండూరి రవిశంకర్ అవధాని, నాగేశ్వర శర్మ, శాంతారామ్ భట్, అర్చకులు ఆధ్వర్యంలో ముందుగా గంగాదేవి అమ్మవారికి ప్రత్యేక పూజలు చేపట్టారు. రాజగోపురం ముందు భాగంలో అమ్మవారి ఉత్సవ మూర్తిని కొలువు తీర్చి గణపతి పూజ, పుణ్యాహవాచనం, అలంకార పూజ, మహా మంగళహారతులు చేపట్టారు. అనంతరం అక్కడి నుంచి మేళ తాళాలు, భాజా భజంత్రీల మధ్య అమ్మవారిని రుద్రగుండం కోనేరులో ఉన్న పంచలింగాల మండపానికి చేర్చారు. గంగాదేవి అమ్మవారికి విశేష సుగంధ ద్రవ్యాభిషేకం, చూర్ణాభిషేకం, విశేష ద్రవ్యాలతో అభిషేక, అర్చనలు చేపట్టి హారతులు ఇచ్చారు. వేలాది మంది భక్తులు రుద్రగుండం కోనేరులో పుణ్య స్నానాలు ఆచరించి వైశాఖ శుద్ధ సప్తమి ఫలితాన్ని పొందారు. ఈ సందర్భంగా వేద పండితులు రవిశంకర్ అవధాని మాట్లాడుతూ ప్రతి ఏడాది వైశాఖ శుద్ధ సప్తమి రోజున గంగాదేవి అమ్మవారు స్వయంగా మహానందిలోని రుద్రగుండం కోనేరులో స్నానం ఆచరించి భక్తుల పాపాలను పోగొడుతుందని చెప్పారు. సాక్షాత్తు శివ మహాపురాణంలో ఈ విషయం చెప్పారని తెలిపారు.



# మహానంది ట్రస్ట్ బోర్డ్ చైర్మన్ గా మౌళీశ్వర రెడ్డి?



**మహానంది, మే 4,( రిపబ్లిక్ న్యూస్):**
మహానంది దేవస్థానం ట్రస్ట్ బోర్డు చైర్మన్ గా మసీదుపురం గ్రామానికి చెందిన నరాల చంద్రమౌళీశ్వర్ రెడ్డిని ఎంపిక చేసినట్లు ఆదివారం టిడిపి నాయకులు తెలిపారు. ఈ మేరకు గత రెండు రోజుల క్రితం జరిగిన సమావేశంలో శ్రీశైలం ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి స్వయంగా ఆయన పేరును ప్రకటించినట్లు సమాచారం. మహానంది దేవస్థానం ట్రస్ట్ బోర్డు చైర్మన్ గా మసీదుపురం గ్రామానికి చెందిన చంద్రమౌళీశ్వర రెడ్డి తో పాటు పలు గ్రామాలకు చెందిన నేతలు పోటీ పడ్డారు. ప్రస్తుతం టిడిపి మండల క్లస్టర్ ఇన్చార్జిగా వ్యవహరిస్తున్న చంద్రమౌళీశ్వర్ రెడ్డిని శ్రీశైలం ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి బలపరిచినట్లు తెలిసింది. దీంతో మహానంది ఆలయ ట్రస్ట్ బోర్డు చైర్మన్ గా ఆయన పేరు ఖరారైంది.

# తీవ్ర అనారోగ్యంతో మూడేళ్ల బాలిక..
# జైన మతాచారం 'సంతార'తో మృతి

**భోపాల్:** మూడేళ్ల బాలికకు బ్రెయిన్ ట్యూమర్ ఉన్నట్లు వైద్య పరీక్షల్లో నిర్ధారణ అయ్యింది. శస్త్రచికిత్సతో పాటు చికిత్సలు విఫలమయ్యాయి. దీంతో మరణం అనివార్యమని భావించిన ఆ బాలిక తల్లిదండ్రులు జైన మతాచారాన్ని పాటించారు. స్వచ్ఛంద ఆమరణ నిరాహార దీక్షగా పేర్కొనే 'సంతార' వల్ల ఆ చిన్నారి మరణించింది. మధ్యప్రదేశ్‌లో ఈ సంఘటన జరిగింది. పియూష్, వర్ష జైన్ దంపతులు ఐటీ నిపుణులు. వారి మూడేళ్ల కుమార్తె వియానా జైన్‌కు గత ఏడాది డిసెంబర్‌లో బ్రెయిన్ ట్యూమర్ ఉన్నట్లుగా వైద్య పరీక్షల్లో నిర్ధారణ అయ్యింది. ఆ చిన్నారికి నిర్వహించిన సర్జరీ విఫలమైంది. కాగా, ఆ కుటుంబం ఆధ్యాత్మిక మార్గం వైపు మొగ్గు చూపింది. మార్చి 21న జైన సన్యాసి రాజేష్ ముని మహారాజ్‌ను వారు సందర్శించారు. తల్లిదండ్రులైన పియూష్, వర్ష జైన్ అనుమతితో వారి కుమార్తె వియానా జైన్‌తో 'సంతార' ప్రతిజ్ఞ చేయించారు. దీంతో స్వచ్ఛంద ఆమరణ నిరాహార దీక్ష పాటించిన కొన్ని నిమిషాలకు ఆ చిన్నారి మరణించింది. మరోవైపు 'జైన ఆచారం 'సంతార'ను ప్రతిజ్ఞ చేసిన ప్రపంచంలోనే అతి పిన్న వయస్కురాలిగా వియానాను 'గోల్డెన్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్స్' గుర్తించింది. ఈ నేపథ్యంలో స్వచ్ఛంద ఆమరణ నిరాహార దీక్షకు సంబంధించిన ఈ జైన మతాచారం మరోసారి చర్చకు దారి తీసింది. కేవలం మరణానికి దగ్గరగా ఉన్నప్పుడు లేదా బాగా వృద్ధప్యంలో ఉండి మతాచారాలు పాటించలేనప్పుడు, నయం కాని రోగంతో బాధపడుతున్నప్పుడు మాత్రమే 'సంతార'ను ఆచరించాలని జైన మత గ్రంథాలు చెబుతున్నాయి. కాగా,



జైన మతాచారం 'సంతార' చట్టపరమైన సవాళ్లను కూడా ఎదుర్కొన్నది. సంతారను చట్టవిరుద్ధంగా పరిగణించాలని, భారత శిక్షాస్మృతి (ఐపీసీ) సెక్షన్ 306 ప్రకారం ఆత్మహత్యతో సమానం చేయాలని 2015లో రాజస్థాన్ హైకోర్టు తీర్పు ఇచ్చింది. స్వచ్ఛందంగా జీవితాన్ని ముగించాలన్న నిర్ణయం స్వీయ హాని అని ఆరోపించింది. దానిని మతపరమైన ఆచారంగా సమర్థించలేమని కోర్టు పేర్కొంది. మరోవైపు రాజస్థాన్ హైకోర్టు తీర్పుపై జైన సమాజం నుంచి తీవ్ర నిరసనలు వ్యక్తమయ్యాయి. ఈ నేపథ్యంలో నెల తర్వాత ఈ తీర్పు ఉత్తర్వులను సుప్రీంకోర్టు నిలిపివేసింది. మత స్వేచ్ఛ రక్షణ కింద సంతారాను జైనులు కొనసాగించడానికి సర్వోన్నత న్యాయస్థానం అనుమతించింది.

# తోకాడిస్తున్న పాకిస్తాన్..
# ఇగ్లా-ఎస్ మిస్సైల్స్‌ని సిద్ధం చేసిన భారత సైన్యం!

పహల్గాం తర్వాత భారత్-పాకిస్తాన్ మధ్య ఉద్రిక్తతలు మరింత పెరిగాయి. రోజురోజుకు పరిస్థితులు దిగజారుతున్నాయి. ఇప్పటికే సరిహద్దుల్లో పాకిస్తాన్ సైన్యం కవ్వింపులకు పాల్పడుతున్నది. ఈ క్రమంలోనే రష్యా నుంచి భారత్ ఇగ్లా-ఎస్ మిస్సైల్‌ని దిగుమతి చేసుకున్నది. అత్యవసర సమయాల్లో వినియోగించేందుకు భారత్ ఈ స్మాల్‌రేంజ్ మిస్సైల్‌ను దిగుమతి చేసుకుంది. దాంతో భారత గగనతల రక్షణ వ్యవస్థ మరింత పటిష్టం కానుందని ఆర్మీ వర్గాలు పేర్కొన్నాయి. సైన్యానికి ప్రభుత్వం ఇచ్చిన ఎమర్జెన్సీ ప్రొక్యూర్‌మెంట్ పవర్స్‌ని ఉపయోగించుకొని వాటిని కొనుగోలు చేశారు. వాస్తవానికి ఈ మిస్సైల్స్ కొద్దిరోజుల కిందటే భారత్‌కు చేరుకోగా.. ప్రస్తుతం పాకిస్తాన్‌తో ఉద్రిక్త పరిస్థితుల నేపథ్యంలో సరిద్దులకు తరలిస్తున్నారు. ఈ మిస్సైల్స్ ఫైటర్ జెట్స్, ఛాపర్స్, డ్రోన్స్‌ని కూల్చొచ్చు. దాదాపు రూ.260 కోట్ల వ్యయంతో సైన్యం ఈ మిస్సైల్స్‌ని కొనుగోలు చేసింది. ఈ మిస్సైల్ పశ్చిమ సెక్టార్‌లో సరిహద్దుల్లో వాడేందుకు అనువుగా ఉండనున్నాయి. ఇవి ఇప్పటికే వాయుసేన అమ్ములపొదిలో ఉన్నాయి. ఫాస్ట్‌ట్రాక్ ప్రొక్యూర్‌మెంట్ కింద ఇటీవల కాలంలో ఆయుధాల విడిభాగాలు సైతం దిగుమతి చేసుకుంటున్నారు. దళాలను యుద్ధ సన్నద్ధతగా ఉంచేందుకు ఉపయోగపడుతున్నాయి. తాజాగా 48 లాంచర్లు, 90 ఇగ్లా-ఎస్ క్షిపణుల కోసం సైన్యం టెండర్ విడుదల చేసింది. వీటిని ఫాస్ట్‌ట్రాక్ ప్రొక్యూర్‌మెంట్ కిందే కొనుగోలు చేయనున్నారు. వీటితో పాటు తర్వాతి తరం ఇగ్లాలపై సైతం రక్షణశాఖ దృష్టి సారించింది. వీటికి లేజర్‌బీమ్ రైడింగ్ సామర్థ్యం ఉండడం విశేషం. 1990 నుంచి ఇగ్లా మిస్సైల్స్‌ని సైన్యం వినియోగిస్తున్నది. దేశీయంగా



ఉన్న సంస్థలు వీటిల్లో మార్పుతో ఇగ్లా-ఎస్ వెర్షన్ రెడీ చేశాయి. పాక్ సైన్యం పలు రకాల డ్రోన్లు, యూఏవీలు వినియోగిస్తున్న నేపథ్యంలో.. ఇగ్లా-ఎస్ మిస్సైల్ అవసరం భారత్‌కు ఎక్కువగా ఉండొచ్చని అంచనా. దేశీయంగా అభివృద్ధి చేసిన ఇంటిగ్రేటెడ్ డ్రోన్ డిటెక్షన్ అండ్ ఇంటర్‌డిక్షన్ సిస్టమ్‌కి చెందిన మార్క్-1ని సైన్యం మోహరించనున్నిది. ఇది ఎనిమిది కిలోమీటర్ల కంటే ఎక్కువ దూరం నుంచి డ్రోన్స్‌ని అడ్డుకునే సామర్థ్యం ఉంది. ఈ వ్యవస్థలో డ్రోన్‌లను కూల్చే లేజర్ టెక్నాలజీ ఉంది. ఇటీవల జమ్మూలో ఈ వ్యవస్థను ఉపయోగించి పాకిస్తాన్ సైన్యం డ్రోన్‌ను ఆర్మీ వైమానిక రక్షణ విభాగం కూల్చివేసింది.ఐ

# మాకు కావాల్సింది భాగస్వాములు.. బోధకులు కాదు

**న్యూఢిల్లీ:** యూరోపియన్ దేశాలపై భారత విదేశాంగ మంత్రి ఎస్ జైశంకర్ సంచలన వ్యాఖ్యలు చేశారు. ఆ దేశాలు అనుసరిస్తున్న ద్వంద్వ వైఖరిపై ధ్వజమెత్తారు జైశంంకర్. యూరోపియన్ దేశాలు భారత భౌగోళిక రాజకీయ వైఖరిని ప్రభావితం చేయడానికి ప్రయత్నిస్తున్నాయంటూ విమర్శలు చేశారు. భారతదేశానికి భాగస్వాములు కావాలని, అంతే కానీ బోధకులు అవసరం లేదని చురకలంటిచారు. న్యూఢిల్లీలోని తాజ్ ప్యాలెస్ లో జరిగిన ఆర్కిటిక్ సర్కిల్ ఇండియా ఫోరం సమావేశంలో జైశంకర్ ఈ వ్యాఖ్యలు చేశారు. ఐస్లాండ్ మాజీ అధ్యక్షుడు గ్రిమ్సన్ తదితరులతో జరిగిన చర్చావేదికలో యూరప్ తీరును జైశంకర్ బహిర్గతం చేశారు. యూరప్ దేశాల నుంచి భారత్ ఏం కోరుకుంటుదని అడిగిన ప్రశ్నలో భాగంగా జై శంకర్ఇలా సమాధానమిచ్చారు. 'మనం ప్రపంచాన్ని చూసినప్పుడు, భాగస్వాముల కోసం చూస్తాం. ముఖ్యంగా కొన్ని విదేశాలు చాలా బోధనలు చేస్తారు, వాటిని సొంత దేశంలో ఆచరించరు. కొన్ని యూరప్ దేశాలు ఇప్పటికీ ఈ సమస్యతో పోరాడుతున్నాయని నేను నమ్ముతున్నాను' అని అన్నారు. ఇప్పుడు యూరప్ దేశాలు వాస్తవిక వైపు అడుగులు వేయగలరా లేదా అనేది చూడాలి. మనం భాగస్వామ్యాన్ని చేసుకోవాలంటే, కొంత అవగాహన




ఉండాలి, కొంత సున్నితత్వం ఉండాలి, పరస్పర ప్రయోజనాల పట్ల అవగాహ ఉండాలి, ప్రపంచం ఎలా పనిచేస్తుందో గ్రహించాలి, ఈ విషయంలో కొన్ని యూరప్ దేశాలు సమర్థవంతంగా ఉండగా, మరికొన్ని వెనుకబడి ఉన్నాయన్నారు. గతంలో కూడా యూరప్ దేశాల తీరుపై జైశంకర్ తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. వారి సమస్యల్ని ప్రపంచ సమస్యలుగా చూపిస్తారని, ప్రపంచ సమస్యల్ని మాత్రం వారు పట్టించుకోరంటూ వ్యాఖ్యలు చేశారు.

## రోడ్డుపై వెళ్తున్న కారు పేలి.. డ్రైవర్ సజీవ దహనం

**రాంచీ:** రోడ్డుపై వెళ్తున్న కారులో మంటలు చెలరేగాయి. కొన్ని క్షణాల్లోనే ఆ కారులో ఉన్న గ్యాస్ సిలిండర్ పేలింది. దీంతో మంటల్లో కాలి డ్రైవర్ సజీవ దహనమయ్యాడు. ఇది చూసి అక్కడున్న జనం షాక్ అయ్యారు. జార?ండ్‌లోని జంషెడ్‌పూర్‌లో ఈ సంఘటన జరిగింది. కద్మా ప్రాంతంలో రోడ్డుపై వెళ్తున్న కారులో మంటలు వ్యాపించాయి. దీంతో డ్రైవర్ కారును రోడ్డుపై ఆపాడు. ఆ కారు డిక్కీలో ఉన్న గ్యాస్ సిలిండర్ పేలింది. దీంతో ఆ మంటల్లో కారు కాలిపోయింది. కారు డ్రైవ్ చేసిన వ్యక్తి సజీవ దహనమయ్యాడు. ఈ సంఘటన చూసి అక్కడున్న జనం షాక్ అయ్యారు. కాగా, ఈ సంఘటన గురించి తెలిసిన వెంటనే పోలీసులు, ఫోరెన్సిక్ బృందం అక్కడకు చేరుకున్నారు. మృతుడ్ని సునీల్ అగర్వాల్‌గా గుర్తించారు. కారు పేలిన ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. మరోవైపు ఈ సంఘటనకు సంబంధించిన వీడియో క్లిప్ సోషల్ మీడియాలో వైరల్ అయ్యింది.



## వక్ఫ్ చట్టం చట్టబద్ధతపై
## రేపు 'సుప్రీం'లో మళ్లీ విచారణ..!



కేంద్రం కొత్తగా తీసుకువచ్చిన వక్ఫ్ చట్టం రాజ్యాంగ చెల్లుబాటును సవాల్ చేస్తూ దాఖలైన పిటిషన్లపు సుప్రీంకోర్టు సోమవారం మరోసారి విచారణ జరుపనున్నది. గత విచారణ సమయంలో చట్టంలోని రెండు వివాదాస్పద నిబంధనలను తాత్కాలికంగా నిలిపివేస్తున్నట్లు కేంద్రం హామీ ఇచ్చింది. మే 5వ తేదీ వరకు వక్ఫ్ ఆస్తులను డీనోటిఫై చేయబోమని కేంద్రం తెలిపింది. వక్ఫ్ కౌన్సిల్, బోర్డుల్లో ముస్లిమేతరులను నియమించొద్దని సుప్రీంకోర్టు కేంద్రాన్ని ఆదేశించిన విషయం తెలిసిందే. గత విచారణ సందర్భంగా కేంద్రం తరఫున సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతా వాదనలు వినిపించారు. అన్నిరకాలుగా జాగ్రత్తగా పరిశీలించిన తర్వాతే చట్టాన్ని రూపొందించినట్లు పేర్కొంది. ప్రభుత్వం పూర్తిస్థాయి వాదనలు వినకపోవడం సముచితం కాదని పేర్కొన్నారు. ఇవే పిటిషన్లపై బుధవారం సుప్రీంకోర్టులో వాదనలు జరిగాయి. ఈ సందర్భంగా వక్ఫ్‌గా న్యాయస్థానాలు ప్రకటించిన ఆస్తులను ప్రస్తుతానికి వక్ఫ్ జాబితా నుంచి తొలగించొద్దని కేంద్ర ప్రభుత్వానికి సుప్రీంకోర్టు ప్రతిపాదించింది. వక్ఫ్ బోర్డులు, కేంద్ర వక్ఫ్ మండలిలో ఎక్స్-అఫీషియో సభ్యులు మినహా మిగతా సభ్యులంతా కచ్చితంగా ముస్లింలే అయ్యుండాలనీ చెప్పింది. మతంతో సంబంధం లేకుండా ఎక్స్ అఫీషియో సభ్యులను నియమించొచ్చని.. ఈ మేరకు వక్ఫ్(సవరణ) చట్టంలోని కొన్ని కీలక నిబంధనలపై స్టే విధించేందుకు ప్రతిపాదించింది. వక్ఫ్ (సవరణ) చట్టం-2025 రాజ్యాంగబద్ధతను సవాలు చేస్తూ దాఖలైన 72 పిటిషన్లు సుప్రీంకోర్టులో దాఖయ్యాయి. ఇప్పటికే పలుసార్లు విచారించిన సర్వోన్నత న్యాయస్థానం కేంద్రం విజ్ఞప్తి మేరకు గడువు ఇచ్చింది. తదుపరి విచారణను సుప్రీంకోర్టు మే 5వ తేదీకి వాయిదా వేసింది. సీజేఐ జస్టిస్ సంజీవ్ ఖన్నా, జస్టిస్ సంజయ్ కుమార్, జస్టిస్ కేవీ విశ్వనాథన్ నేతృత్వంలోని ధర్మాసనం పిటిషన్లప విచారించనున్నది.

## 'అది నా బాధ్యత..
## మీరు కోరుకున్నది కచ్చితంగా జరుగుతుంది'



దిల్లీ: భారత్- పాకిస్థాన్ మధ్య ఉద్రిక్త పరిస్థితులు కొనసాగుతున్న తరుణంలో కేంద్ర రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ కీలక వ్యాఖ్యలు చేశారు. భారత్‌పై దాడులకు ప్రయత్నించేవారికి తగిన రీతిలో సమాధానం చెబుతామని హెచ్చరించారు. దేశ సరిహద్దుల భద్రతతో పాటు సైనికులను కాపాడటం రక్షణ మంత్రిగా తన బాధ్యత అన్నారు. ప్రధాని నరేంద్ర మోదీ పని తీరు, పట్టుదల గురించి అందరికీ తెలుసన్న రాజ్‌నాథ్.. ఆయన నాయకత్వంలో ప్రజలు కోరుకున్నది కచ్చితంగా జరిగి తీరుతుందని తాను హామీ ఇస్తున్నానన్నారు. ఇటీవల పహల్గాం ఉగ్రదాడి నేపథ్యంలో భారత్-పాకిస్థాన్ సరిహద్దుల్లో ఉద్రిక్త పరిస్థితులు, పాక్‌పై ప్రతీకార చర్యలను కేంద్రం పరిశీలిస్తున్న వేళ రాజ్‌నాథ్ వ్యాఖ్యలు ఆసక్తికరంగా మారాయి. దిల్లీలో జరిగిన సంస్కృతి జాగరణ్ మహోత్సవ్ కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. "మన వీర సైనికులు ఎల్లప్పుడూ దేశ భౌతిక స్వరూపాన్ని కాపాడుతుంటే.. రుషులు, జ్ఞానులు దేశ ఆధ్యాత్మిక రూపాన్ని పరిరక్షిస్తున్నారు. ఒక వైపు మన సైనికులు యుద్ధ భూమిపై పోరాడుతుంటే.. సాధువులు జీవన భూమిపై పోరాడుతున్నారు. దేశ సరిహద్దుల భద్రతతో పాటు సైనికులను కాపాడటం నా బాధ్యత. దేశంపై దాడికి ప్రయత్నించేవారికి తగిన రీతిలో బదులివ్వడం నా విధి. మీకు మన ప్రధాని గురించి బాగా తెలుసు. ఆయన వర్కింగ్ స్టైలేంటో, పట్టుదల ఏంటో తెలుసు. ఆయన సారథ్యంలో మీరు కోరుకున్నది కచ్చితంగా జరుగుతుందని మీకు హామీ ఇస్తున్నా. భారత్ శక్తి సాయుధ దళాల్లోనే కాదు.. దాని సంస్కృతి, ఆధ్యాత్మికతలోనూ ఉంది" అని వ్యాఖ్యానించారు.

## కోహినూర్ వజ్రాన్ని భారత్‌కు తిరిగి ఇచ్చేస్తారా..?
## బ్రిటన్ మంత్రి ఏమన్నారంటే?



**దిల్లీ:** బ్రిటన్ మహారాణి కిరిటంలో పొదివి ఉన్న కోహినూర్ వజ్రం విశిష్ఠత గురించి ప్రత్యేకించి చెప్పాల్సిన అవసరం లేదు. దానిని తిరిగి భారత్‌కు ఇచ్చేస్తారా? అన్న ప్రశ్నకు బ్రిటన్ సాంస్కృతిక, మీడియా, క్రీడల శాఖ మంత్రి లీసా నాండీ బదులిచ్చారు. భారత్, బ్రిటన్ మధ్య సాంస్కృతిక కళాఖండాల మార్పిడి కోసం ఉన్నత స్థాయిలో సంప్రదింపులు జరుగుతున్నట్లు చెప్పారు. అన్నీ సానుకూలంగా జరిగితే.. అందరికీ ఆమోదయోగ్యమైన నిర్ణయం రావొచ్చని నర్మగర్భ వ్యాఖ్యలు చేశారు. ఇదే అంశంపై భారత్ సాంస్కృతిక శాఖ మంత్రితోనూ చర్చించినట్లు చెప్పారు. అధికారిక పర్యటనలో భాగంగా ప్రస్తుతం లీసా నాండీ భారత్‌లో పర్యటిస్తున్నారు. ఈ సందర్భంగా దిల్లీలో ఆమె మీడియాతో మాట్లాడారు. సృజనాత్మకత, సాంస్కృతిక, క్రీడా రంగాల్లో భారత్‌లో దృఢమైన భాగస్వామ్యాన్ని కోరుకుంటున్నట్లు లీసా తెలిపారు. " సినిమా, టీవీ, మ్యూజిక్, క్రీడా రంగాల్లో బ్రిటన్ దూసుకుపోతోంది. ఆయా రంగాలకు సంబంధించిన బ్రిటన్ ఉత్పత్తులకు ప్రపంచవ్యాప్తంగా మంచి డిమాండ్ ఉంది. భారత్ సహకరిస్తే.. వాటిని మరింత ఉన్నత స్థాయికి తీసుకెళ్ల వచ్చన్న గట్టి నమ్మకం మాకుంది. అందుకు భారత్ కూడా మద్దతిస్తుందని ఆశిస్తున్నాం" అని లీసా తెలిపారు. భారత్ పర్యటన కోసం శుక్రవారం దిల్లీ చేరుకున్న ఆమె.. సాంస్కృతిక శాఖకు సంబంధించిన పలు ఒప్పందాల గురించి కేంద్రమంత్రి గజేంద్రసింగ్ షెకావత్‌తో చర్చలు జరుపుతున్నారు. మరోవైపు పహల్గాం ఉగ్రదాడిపైనా ఆమె స్పందించారు. ఈ దారుణఘటనలో ప్రాణాలు కోల్పోయిన 26 మందికి నివాళులర్పించారు. ఇలాంటి చర్యలను ఎట్టి పరిస్థితుల్లోనూ ఉపేక్షించరాదని, ఉగ్రవాదం నిర్మూలనకు ప్రపంచదేశాలన్నీ కలిసి రావాలని పిలుపునిచ్చారు. కాగా, భారత్‌కు చెందిన 108 క్యారెట్ల విలువైన కోహినూర్ వజ్రాన్ని 1849లో మహారాజ్ దులీప్ సింగ్.. విక్టోరియా మహారాణికి ఇచ్చేశారు. అప్పటి నుంచి ఆ వజ్రం వారి ఆధీనంలోనే ఉంది. రాణి కిరీటంలో అమర్చారు. అయితే, దానిని తిరిగి తీసుకోవాలని భారత ప్రభుత్వం దౌత్యమార్గాల్లో ప్రయత్నించినప్పటికీ.. అది కార్యరూపం దాల్చలేదు.



# జూలై 4న 'తమ్ముడు' విడుదల

గత కొంతకాలంగా సరైన కమర్షియల్ విజయం కోసం ఎదురుచూస్తున్న హీరో నితిన్ తన ఆశలన్నీ 'తమ్ముడు'పైనే పెట్టుకున్నాడు. ఈ చిత్రం తనకు మళ్లీ సక్సెస్ ట్రాక్‌ను ఎక్కిస్తుందని నమ్మకంతో ఉన్నాడు. అయితే గత రెండేళ్లుగా చిత్రీకరణ జరుపుకుంటున్న ఈ చిత్రం ఎట్టకేలకు రిలీజ్ డేట్‌ను ఫిక్స్ చేసుకుంది. శ్రీరామ్ వేణు దర్శకత్వంలో 'దిల్' రాజు నిర్మిస్తున్న ఈ చిత్రం జూలై 4న విడుదల కాబోతుంది. ఈ విషయాన్ని చిత్రబృందం ఆదివారం ఓ వీడియో రూపంలో అధికారికంగా ప్రకటించింది. ఈ మధ్యకాలంలో సినిమా ప్రమోషన్స్‌లో, క్రియేటివ్ వీడియోస్‌లో దర్శకులు ఎంతో ఎనర్జీగా పాల్గొంటున్నారు. ఈ కోవలోనే ఈ చిత్రానికి సంబంధించిన విడుదల తేదీ వీడియోను కూడా క్రియేటివ్‌గా డిజైన్ చేశారు. ఈ వీడియోలో యాక్టర్స్ స్వసిక విజయన్, వర్ష బొల్లమ్మ, సప్తమి గౌడ, లయ, బేబి శ్రీరామ్ దీత్య ఒక్కొక్కరుగా డైరెక్టర్ శ్రీరామ్ వేణు దగ్గరకు వస్తారు. వీళ్లు తనకు బర్త్ డే విషెస్ చెప్పేందుకు వచ్చారని శ్రీరామ్ వేణు అనుకోగా...వాళ్లు మాత్రం "తమ్ముడు" సినిమా రిలీజ్ ఎప్పుడు? ప్రమోషన్ ఎప్పుడు బిగిన్ చేస్తారు? అని అడుగుతారు.

# అవనిగా

## మెరిసిపోతున్న త్రిష

మెగాస్టార్ చిరంజీవి హీరోగా యంగ్ డైరెక్టర్ వశిష్ట దర్శకత్వంలో తెరకెక్కుతున్న సోషియో ఫాంటసీ సినిమా విశ్వంభర. ఈ సినిమాలో చిరంజీవికి జోడీగా త్రిష నటిస్తోన్న విషయం తెలిసిందే. ఇవాళ త్రిష పుట్టిన రోజు సందర్భంగా చిత్ర యూనిట్ ఆమె పాత్రను పరిచయం చేస్తూ ఓ సరికొత్త పోస్టర్ ను రిలీజ్ చేసింది. విశ్వంభరలో త్రిష అవని పాత్రలో కనిపించనుంది. మేకర్స్ రిలీజ్ చేసిన పోస్టర్ లో త్రిష సంప్రదాయ చీరకట్టులో భలే మెరిసిపోయింది. త్రిష బర్త్ డే సందర్భంగా రిలీజ్ చేసిన ఈ పోస్టర్ కు నెటిజన్లు లైకుల వర్షం కురిపిస్తూ త్రిష కు పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలుపుతున్నారు. ఇదిలా ఉంటే ఈ సినిమాలో వీఎఫ్ఎక్స్ భారీగా ఉండనున్నట్టు చిత్ర యూనిట్ ఇప్పటికీ క్లారిటీ ఇచ్చింది. చిరూ కెరీర్లోనే భారీ బడ్జెట్ తో రూపొందుతున్న ఈ సినిమా షూటింగ్ శరవేగంగా జరుగుతుంది. ఓ వైపు షూటింగ్ ను నిర్వహిస్తూనే మరోవైపు పోస్ట్ ప్రొడక్షన్ కార్యక్రమాలను పూర్తి చేస్తూ మేకర్స్ నిర్మాణాన్ని చాలా వేగవంతం చేశారు. విశ్వంభరకు సంబంధించిన డబ్బింగ్ వర్క్ కూడా మొదలుపెట్టినట్టు చెప్తున్నారు. యువి క్రియేషన్స్ ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తోన్న ఈ సినిమాకు ఆస్కార్ విన్నర్ కీరవాణి సంగీతం అందిస్తున్నారు. ఇదిలా ఉంటే త్రిష, చిరంజీవి కలిసి గతంలో స్టాలిన్ సినిమాలో నటించారు. అప్పట్నుంచి మళ్లీ ఇప్పటివరకు వీరిద్దరూ కలిసి నటించింది లేదు. ఇప్పటికే విశ్వంభర పై మంచి అంచనాలు నెలకొన్నాయి. నాలుగు పదుల వయసులో కూడా త్రిష కెరీర్ పరంగా వరుస అవకాశాలతో దూసుకెళ్తుంది. పొన్నియన్ సెల్వన్ సినిమాలతో సెకండ్ ఇన్నింగ్స్ ను స్టార్ట్ చేసిన త్రిష ఆ తర్వాత పలు స్టార్ హీరోలతో కలిసి నటించింది. ప్రస్తుతం త్రిష విశ్వంభర తో పాటూ థగ్ లైఫ్, సూర్య45, రామ్ సినిమాల్లో నటిస్తోంది.




# దిల్ రాజు 'లార్వెన్ ఏఐ' స్టూడియోను ప్రారంభించిన తెలంగాణ మంత్రి

తెలుగు చిత్ర పరిశ్రమలో సాంకేతిక వినియోగంలో మరో ముందడుగు పడింది. ప్రముఖ నిర్మాత దిల్ రాజు హైదరాబాద్ కేంద్రంగా ఏర్పాటు చేసిన 'లార్వెన్ ఏఐ' స్టూడియోను రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి డి. శ్రీధర్ బాబు శనివారం నాడు లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా స్టూడియో లోగోను మరో ప్రముఖ నిర్మాత అల్లు అరవింద్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి తెలుగు సినిమా రంగానికి చెందిన పలువురు దిగ్గజ దర్శకులు, ప్రముఖులు హాజరై దిల్ రాజుకు అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, దిల్ రాజుతో తనకు ఎప్పటినుంచో మంచి పరిచయం ఉందని గుర్తు చేసుకున్నారు. అధునాతన సాంకేతిక పరిజ్ఞానాన్ని సినిమా నిర్మాణానికి జోడించాలనే బలమైన సంకల్పంతో దిల్ రాజు ఈ స్టూడియోను నెలకొల్పారని ప్రశంసించారు.

"ఇక్కడ ప్రదర్శించిన కొన్ని వీడియోలతోనే లార్వెన్ ఏఐ స్టూడియో సామర్థ్యం ఏమిటో అర్థమవుతోంది. టెక్నాలజీ విషయంలో మనం ప్రపంచవ్యాప్తంగా లీడర్స్‌గా నిరూపించుకున్నాం. ఈ లార్వెన్ స్టూడియో మన తెలంగాణకు, హైదరాబాద్ నగరానికి మరింత పేరు ప్రఖ్యాతులు తెస్తుందని ఆశిస్తున్నాను" అని అన్నారు. కథను చెప్పడం దగ్గర నుంచి సినిమా పంపిణీ వరకు అన్ని దశల్లోనూ 'ఏఐ' సాంకేతికతను వినియోగించుకోవచ్చని ఆయన పేర్కొన్నారు. హాలీవుడ్‌తో పాటు తెలుగులో 'కల్కి' వంటి చిత్రాల బృందాలు ఇప్పటికే ఏఐను ఉపయోగించినట్లు గుర్తు చేశారు. చిత్ర పరిశ్రమలో ఏఐ విప్లవాత్మక మార్పులు తీసుకురానుందని, మార్పును స్వాగతించి ముందుకెళ్లేవారే నాయకులు అవుతారని మంత్రి అభిప్రాయపడ్డారు. దిల్ రాజు, ఆయన బృందానికి శుభాకాంక్షలు తెలిపారు.

నిర్మాత దిల్ రాజు మాట్లాడుతూ, సుమారు రెండేళ్ల క్రితమే 'ఏఐ' స్టూడియో ప్రారంభించాలనే ఆలోచన వచ్చిందని తెలిపారు. ఈ క్రమంలో 'క్వాంటమ్ ఏఐ' సంస్థను




సంప్రదించి, సినిమా రంగంలో 'ఏఐ' వినియోగంపై విస్తృతంగా చర్చించినట్లు వివరించారు.

"ప్రీ ప్రొడక్షన్, పోస్ట్ ప్రొడక్షన్, ప్రమోషన్స్ వంటి సినిమా నిర్మాణంలోని అన్ని విభాగాల్లోనూ ఇకపై 'ఏఐ' భాగం కానుంది. స్క్రిప్ట్ సిద్ధమైన తర్వాత ఏఐ సహాయంతో సౌండ్ ఎఫెక్ట్స్, విజువల్స్‌తో పూర్తి సినిమాను ముందుగానే చూసుకునే అవకాశం ఉంటుంది. ఇదే మా ప్రధాన లక్ష్యం" అని దిల్ రాజు పేర్కొన్నారు. భవిష్యత్తులో 'ఏఐ' మరిన్ని మార్పులు తీసుకువస్తుందని, దీనివల్ల సినిమాల సక్సెస్ రేటు పెరిగే అవకాశం ఉందని ఆశాభావం వ్యక్తం చేశారు. 'ఏఐ' వాడకం ద్వారా దర్శకులు, రచయితలకు సమయం, నిర్మాతలకు డబ్బు ఆదా అవుతుందని, తద్వారా మరిన్ని మంచి చిత్రాలు నిర్మించే వీలు కలుగుతుందని ఆయన అన్నారు. 'ఏఐ' ఒక 'ఎమోషన్స్ లేని అసిస్టెంట్ డైరెక్టర్ (ఏడీ)' అవుతుందని చమత్కరించారు.



ఈ ప్రారంభోత్సవ కార్యక్రమంలో దర్శకులు కె. రాఘవేంద్రరావు, సుకుమార్, నాగ్ అశ్విన్, అనిల్ రావిపూడి, వంశీ పైడిపల్లి, బాబీ (కె.ఎస్. రవీంద్ర), మోహనకృష్ణ ఇంద్రగంటి, వి.వి. వినాయక్ తదితరులు పాల్గొని, తెలుగు సినిమాలో వస్తున్న ఈ సాంకేతిక మార్పు పట్ల హర్షం వ్యక్తం చేశారు.

# గోపీచంద్ – విజయ్ కాంబో..



టాలీవుడ్ డైరెక్టర్ గోపీచంద్ మలినేని ప్రస్తుతం ఫుల్ జోష్ లో ఉన్న విషయం తెలిసిందే. బాలీవుడ్ స్టార్ యాక్టర్ సన్నీ డియోల్ తో మాస్ యాక్షన్ జోనర్ లో ఆయన చేసిన జాట్ మూవీ మంచి విజయం సాధించింది. బాక్సాఫీస్ వద్ద భారీ వసూళ్లు రాబట్టి అలరించింది. అదే సమయంలో గోపీచంద్ ప్రశంసలు కూడా అందుకున్నారు. అయితే జాట్ రిలీజ్ అయ్యాక ప్రమోషనల్ ఇంటర్వ్యూస్ ఇచ్చారు గోపీచంద్. ఆ సమయంలో తన సినిమాల కోసం మాట్లాడారు. అప్పుడు కోలీవుడ్ స్టార్ హీరో దళపతి విజయ్ తో మూవీ మిస్ అయిందని చెప్పారు. బాలయ్యతో వీరసింహారెడ్డి మూవీ చేశాక తాను విజయ్ తో సినిమా చేసేందుకు ట్రై చేశానని తెలిపారు గోపీచంద్ మలినేని.

నిజానికి.. తాను మెగాస్టార్ చిరంజీవితో వర్క్ చేస్తానని వార్తలు వచ్చాయని, కానీ విజయ్ కు స్టోరీ చెప్పానని తెలిపారు. దిల్ రాజు సమక్షంలో స్టోరీ చెప్పగా.. సింగిల్ సిట్టింగ్ లో కథ విని స్క్రిప్ట్ ఓకే చేశారని వెల్లడించారు. కానీ అప్పుడే పొలిటికల్ ఎంట్రీకి విజయ్ సిద్ధమవుతున్నారని, తనతో సినిమా వద్దని కొందరు చెప్పినట్లు తెలిసిందని అన్నారు. దీంతో ఆ విషయంపై ఇప్పుడు సోషల్ మీడియాలో జోరుగా చర్చ సాగుతోంది. విజయ్ అనవసరంగా గోపీచంద్ మలినేని మూవీని మిస్ చేసుకున్నారని నెటిజన్లు అంటున్నారు. మంచి ఛాన్స్ వదులుకున్నారని కామెంట్లు పెడుతున్నారు. ది గోట్ వంటి సినిమాల కన్నా బదులు.. గోపీచంద్ తో చేతులు కలిపి ఉంటే బాగుండేదని చెబుతున్నారు. ఎందుకంటే సరైన మాస్ అవతార్ లో ఆయన చూపించేవారని అభిప్రాయపడుతున్నారు. వాస్తవానికి అది నిజమేనని చెప్పాలి. మాస్ యాక్షన్ సినిమాలకే ఆయన ప్రాధాన్యమిస్తున్నారు. కనీసం జన నాయగన్‌కు బదులుగా తన చివరి చిత్రానికి గోపీచంద్ ను ఎంచుకుని ఉండాల్సిందని అనేక మంది నెటిజన్లు కామెంట్లు పెడుతున్నారు. సన్నీ డియోల్ కే మంచి హిట్ అందించిన గోపీచంద్.. విజయ్ అయ్యి ఉంటే ఇంకా అదరగొట్టి ఉండేవారని చెబుతున్నారు. అదే సమయంలో టాలీవుడ్.. కోలీవుడ్.. అంటూ ప్రాంతీయ అహంకారాలను పక్కన పెట్టాలని, బలమైన కథలపై దృష్టి పెట్టాలని సూచిస్తున్నారు. అది ఎవరైనా.. ఎక్కడైనా అదే ఫార్ములా ఫాలో అవ్వాలని చెబుతున్నారు. ఏదేమైనా మలినేనిని అనవసరంగా విజయ్ మిస్ చేసుకున్నారనే చెప్పాలి.

# హుషారుగా 'జన్మ జన్మల బంధం..'



ప్రముఖ నటి సమంత నిర్మాణ రంగంలోకి అడుగు పెట్టారు. సమంత నేతృత్వంలో వస్తున్న తొలి చిత్రం 'శుభం'. ట్రా లా లా మూవింగ్ పిక్చర్స్ బ్యానర్ మీద ఆమె నిర్మిస్తున్న ఈ చిత్రానికి ప్రవీణ్ కండ్రేగుల దర్శకత్వం వహించారు. ఈ చిత్రం మే 9న ప్రపంచవ్యాప్తంగా విడుదలవుతోంది. ఈ క్రమంలో రిలీజ్ చేసిన 'శుభం' ట్రైలర్‌కు విశేషమైన స్పందన వచ్చింది. మేకర్స్ ఈ క్రమంలో మ్యూజికల్ ప్రమోషన్స్‌లో భాగంగా మొదటి సింగిల్ 'జన్మ జన్మల బంధం'ను విడుదల చేశారు. ఇది ప్రమోషనల్ వైబ్ కోసం రూపొందించి ఓ ఎనర్జిటిక్ రీమిక్స్ పాట. నిర్మాతతో పాటు ప్రధాన తారాగణం ఈ ప్రమోషనల్ సాంగ్‌లో కనిపిస్తారు. ఈ సాంగ్‌లో సమంత అందరి దృష్టిని ఆకర్షించేలా ఉన్నారు. టీం అంతా కూడా ఫుల్ వైబ్‌లో ఉన్నట్టుగా కనిపిస్తోంది. ఈ ప్రమోషనల్ సాంగ్ బీట్ చాలా హుషారుగా ఉంది. నవ్వు, భయం ఇలా అన్ని రకాల ఎమోషన్స్‌ను 'శుభం'లో పొందు పర్చారని ట్రైలర్ చూస్తేనే తెలుస్తుంది. ఈ సినిమాకు వివేక్ సాగర్ బ్యాక్‌గ్రౌండ్ స్కోర్, క్లింటన్ సెరెజో సంగీతం అందిస్తున్నారు. ఈ చిత్రంలో హర్షిత్ రెడ్డి, గవిరెడ్డి శ్రీనివాస్, చరణ్ పెరి, శ్రియ కొంతం, శ్రావణి లక్ష్మి, షాలిని కొండేపూడి, వంశీధర్ గౌడ్ వంటి వారు నటించారు. 'శుభం' ఈ వేసవికి ప్రేక్షకులను పూర్తిగా సంతృప్తిపరిచే చిత్రం కానుంది.

# ఫరియా

## మ్యాడ్‌నెస్ స్టార్ట్ ?

జాతి రత్నాలు సినిమాతో హీరోయిన్ గా ఎంట్రీ ఇచ్చిన ఫరియా అబ్దుల్లా ఆ సినిమాతో మంచి హిట్ ను అందుకుంది. ఆ తర్వాత పలు సినిమాల్లో నటించి నటిగా మంచి పేరు తెచ్చుకున్న ఫరియా అబ్దుల్లా ఆఖరిగా మత్తు వదలరా2 లో కనిపించింది. ఆ సినిమా బ్లాక్ బస్టర్ అయినప్పటికీ ఆ తర్వాత ఫరియా నుంచి మరో సినిమా వచ్చింది లేదు. అయితే తాజాగా ఇప్పుడు ఫరియా ఇన్‌స్టాగ్రమ్ లో చేసిన ఓ పోస్ట్ నెట్టింట వైరల్ అవుతుంది. ఫరియా ఓ ప్రొడక్షన్ హౌస్ నుంచి వచ్చిన ఓ టీజర్ ను తన ఇన్‌స్టాలో షేర్ చేసింది. ది టైటిల్ ఈజ్ హిజ్ నేమ్, అతని ఆటకు రెడీ గా ఉండు. మ్యాడ్‌నెస్ స్టార్ట్ కానుందంటూ ఆ పోస్టర్ కింద రాసి ఉంది. మోషన్ పిక్చర్స్, బురా, సద్ది క్రియేటివ్ ఆర్ట్స్ బ్యానర్లు ఆ సినిమాను సంయుక్తంగా రూపొందిస్తున్నాయి. అమర్ బురా, జయకాంత్, వేణు సిద్ది ఈ సినిమాను నిర్మిస్తున్నారు. ఈ సినిమాలో ఫరియా నటిస్తున్నానని డైరెక్ట్ గా చెప్పకపోయినప్పటికీ ఆ టీజర్ ను ఆమె షేర్ చేయడం వెనుక ఉద్దేశం అదే అని ఆమె ఫ్యాన్స్ అభిప్రాయపడుతున్నారు. మొత్తానికి సంవత్సరం తర్వాత ఫరియా సినిమా ఓకే చేసిందని, ఈ ప్రాజెక్టుతోనే ఫరియా మళ్లీ స్క్రీన్ పైకి రానుందని వారు భావిస్తున్నారు. ఫరియా షేర్ చేసిన ఆ టీజర్ డార్క్ కామెడీ మూవీ అని తెలుస్తోంది. ఫరియా పోస్ట్ ఆమె కంబ్యాక్ ను సూచిస్తే, తెలుగు మూవీ కొత్త పుంతలు తొక్కుతున్న ఈ టైమ్ లో ఆమె కూడా ఒక అధ్యాయంలోకి అడుగుపెట్టినట్టే అవుతుంది. మరి ఈ సినిమా అయినా ఫరియాకు మంచి హిట్ ను అందించి, తనను బిజీ ఆర్టిస్టుగా మారుస్తుందేమో చూడాలి.



ప్రజా రిపబ్లిక్
ప్రతి అక్షరం ప్రజల కోసం



# గుండెను భద్రంగా కాపాడుకుందాం

## - గుండె చికిత్సల్లో పురోగతి - ఆధునాతన పరికరాలతో ప్రత్యేక చికిత్స

**కర్నూలు బ్యూరో, మే 3 (రిపబ్లిక్ న్యూస్):**

గుండె చికిత్సల్లో గతంతో పోలిస్తే ఎన్నో పురోగతులు సాధించబడ్డాయి. ఇప్పుడు, కేవలం ప్రాణాలు నిలబెట్టడమే కాకుండా, గుండె పనితీరు దీర్ఘకాలంగా సక్రమంగా ఉండేందుకు చర్యలు తీసుకుంటున్నారు.ఒకప్పటి గుండె చికిత్సలు అప్పటికప్పుడు ప్రాణాలు నిలబట్టడమే ధ్యేయంగా సాగేవి. కానీ ఇప్పుడు, కొన్ని దశాబ్దాల పాటు గుండె సమర్థంగా పని చేయడమే లక్ష్యంగా చికిత్సలు సాగుతున్నాయి. కాలానుగుణంగా గుండె చికిత్సలో సాధించిన ప్రగతి, ప్రతిభల గురించీ, హృద్రోగాల పట్ల అవగాహన పెంచుకోవలసిన అవసరం గురించీ సీనియర్ కార్డియోథొరాసిక్ అండ్ హార్ట్ ట్రాన్స్‌ప్లాంట్ సర్జన్, స్టార్ హాస్పిటల్స్ మేనేజింగ్ డైరెక్టర్, డాక్టర్ గోపీచంద్ మన్నం ఏమంటున్నారో తెలుసుకుందాం

ఒకప్పటితో పోలిస్తే ఇప్పుడు గుండె చికిత్సల్లో ఎంతో పురోభివృద్ధిని సాధించాం. చికిత్సల్లో, నైపుణ్యాల్లో ఎంతో పరిణతి పొందాం! ఒకప్పుడు బైపాస్ సర్జరీ అనగానే, వైద్యుల గుండెలు గుబగుబలాడే పరిస్థితి. పరికరాలను కొనే స్థోమత లేక రక్తంలో ఆక్సిజన్, కార్బన్‌డయాక్సైడ్, ఆమ్లం ఏ మోతాదుల్లో ఉన్నాయో తెలుసుకోకుండా, సర్జరీకి పూనుకున్న సందర్భాలు లేకపోలేదు. కానీ ఇప్పుడు పరిస్థితి పూర్తిగా మారిపోయింది. బైపాస్ సర్జరీతో పాటు, ఒకటికి, రెండు, మూడు కవాటాలు మార్చడం, బృహద్ధమని, జఠరిక చికిత్సలు ఎంతో సరళతరమైపోయాయి. గుండె తీసి కృత్రిమ గుండెను అమర్చగలిగేంతగా గుండె చికిత్సల్లో పరిణతి సాధించాం! ఉదాహరణకు ఎటువంటి రుగ్మతలు లేకుండా, గుండె రక్తనాళాల్లో మూడు అవరోధాలు ఏర్పడిన వ్యక్తిని, కేవలం ఐదు శాతం ముప్పుతో, ఆ సమస్య నుంచి బయటకు తీసుకురాగలిగే పరిస్థితికి చేరుకున్నాం.

### ఆధునాతన పరికరాలతో

గుండె సర్జరీ విజయం, గుండె పంపింగ్ మీదే ఆధారపడి ఉంటుంది. పంపింగ్ సామర్థ్యం 65 శాతం ఉన్నప్పుడు చక్కని ఫలితాలు సాధించవచ్చు. కానీ అంతకంటే తక్కువగా 35% పంపింగ్ సామర్థ్యం ఉన్నప్పుడు బెలూన్ పంప్ ఆసరాతో గుండెకు దన్నును పెంచే దశను అందుకున్నాం. అయితే పంపింగ్ సామర్థ్యం వెనకున్న కారణాన్ని కనిపెట్టి, దాన్ని సరిదిద్దే స్థాయికి ఇప్పుడు చేరుకోగలిగాం. రక్తప్రసరణ లోపం వల్ల గుండె మీద మచ్చ ఏర్పడినప్పుడు కూడా పంపింగ్ సామర్థ్యం దెబ్బతింటుంది. ఈ సమస్యను ఎమ్మారైలో పసిగట్టి, సరిదిద్దడం ద్వారా, బెలూన్ పంప్ ఉపయోగించే అవసరం లేకుండా, 2 నుంచి ఐదు శాతం ముప్పుతో నేడు గుండెకు చికిత్స చేయగలుగుతున్నాం.

గుండె గదులకు మరమ్మతు చేసి గుండె సామర్థ్యాన్ని కూడా పెంచగలుగుతున్నాం. గుండె కొట్టుకునే క్రమంలో అవతకవకలు ఉన్నప్పుడు, ఆ సమస్యను సరిదిద్దే 'కార్డియోవెర్టర్ డిఫిబ్రిలేటర్' పరికరాలు కూడా ఇప్పుడు అందుబాటులోకొచ్చాయి. అలాగే మునుపు వాడుకలో ఉన్న రక్తకణాలు, ప్లేట్‌లెట్స్ దెబ్బతినే వీలున్న బబుల్ ఆక్సిజనేటర్లకు బదులుగా మరింత సురక్షితమైన మెంబ్రేన్ ఆక్సిజనేటర్లు కూడా నేడు వాడుకలోకొచ్చాయి.

### తక్కువ ఆపరేషన్ ఎక్కువ సామర్థ్యంతో

హార్ట్ లంగ్ యంత్రాన్ని ఉపయోగించకుండానే, గుండె కొట్టుకుంటున్నప్పుడే సర్జరీని ముగించే బైపాస్ చికిత్సా విధానం కూడా అమలవుతోంది. సాధారణంగా గుండె బైపాస్ సర్జరీలో కాలి నుంచి శిరను సేకరించి గుండె దగ్గరి ధమనికి అనుసంధానించి, దాన్ని ధమనిలా ప్రవర్తించమని ఆదేశిస్తూ ఉంటాం. కానీ ఈ క్రమంలో ఆ రక్తనాళం సామర్థ్యం తగ్గిపోయే అవకాశం ఉంటుంది. కాబట్టి ఇప్పుడు ఛాతీ వెనక ఉండే ధమనితో గుండె ధమనిని అనుసంధానించే సర్జరీలు చేస్తున్నాం. ధమనితో శిరను అనుసంధానించడానికి బదులుగా మరొక ధమనినే అనుసంధానించడం వల్ల మన్నిక పెరుగుతుంది. మధుమేహులకు ఛాతీ దగ్గరి ధమనికి బదులుగా, చేతిలోని ధమనిని వినియోగిస్తూ ఉంటాం. అలాగే పెద్ద కోత పెట్టే అవసరం లేకుండా ఎండోస్కోపీ ద్వారా రెండు చిన్న రంధ్రాలతో ధమనిని సేకరిస్తున్నాం. దీంతో కోలుకునే సమయం, నొప్పి, ఇన్‌ఫెక్షన్ అవకాశాలు కూడా తగ్గిపోతున్నాయి. పెరిగే వయసుతో పాటు కవాటాలు కూడా ఇరుకుగా మారి, పూడుకుపోతూ ఉంటాయి. ఇలాంటి సందర్భాల్లో ఈ కవాటాలు చీరుకుపోతూ ఉంటాయి. ఇలాంటప్పుడు కృత్రిమ కవాటాలను అమర్చవలసి వస్తుంది. ఇందుకోసం ఛాతీ ఎముకను కోసే అవసరం లేకుండా, పక్కటెముకల మధ్య ఉన్న జాగా ద్వారా సర్జరీని ముగించే వెలుసుబాట్లు అందుబాటులో ఉన్నాయి. దీంతో రోగి కోలుకునే సమయం తగ్గిపోతోంది. కోత తాలూకు మచ్చలు కూడా ఎబ్బెట్టుగా కనిపించవు. అలాగే కృత్రిమ కావాటాల పరంగా కూడా ఎంతో అభివృద్ధిని సాధించాం

ప్రస్తుతం లోహపు కవాటాలు, కణజాల కవాటాలు వాడుకలోకొచ్చాయి. రెండు లీఫ్స్ కలిగిన లోహపు కవాటాలతో పాటు ఆవు గుండె పైపొరను ఒక కణజాల కవాట పొరగా కుట్టి వాడుకుంటున్నాం. వీటి మీద క్యాల్షియం పేరుకుపోకుండా ఆ పరిస్థితిని నియంత్రించే సాంకేతికతలు కూడా అందుబాటులోకొచ్చాయి. వీటితో గుండె కృత్రిమ కవాటాల ఆయుష్షు 20 ఏళ్లకు పెరిగింది. రెండోసారి, మూడోసారి గుండె సర్జరీలు చేయడం కూడా సులభతరం అయిపోయింది.



### లక్షణాలు ఉన్నా, లేకున్నా...

వ్యాధిని అర్థం చేసుకునే తీరు మారడంతో, చికిత్స తర్వాత ఆ వ్యాధి తిరగబెట్టకుండా నియంత్రించే మార్గాలను కనిపెట్టగలుగుతున్నాం. సాధారణంగా గుండె చికిత్స తదనంతరం, సమస్య పూర్తిగా పరిష్కారమైపోయిందని నిర్లక్ష్య ధోరణితో వ్యవహరించేస్తూ ఉంటారు. కానీ ఇది సరికాదు. అప్పటికి సమస్యను సరిదిద్దినా, ముప్పు ఎప్పటికీ పొంచి ఉంటుందని ప్రతి ఒక్కరూ గుర్తు పెట్టుకోవాలి. కాబట్టి గుండెకు ముప్పు తెచ్చిపెట్టే అలవాట్లను మానుకోవాలి. గుండె సమస్య లక్షణాలు ప్రత్యేకంగా ఉండవు. ఛాతీలో అసౌకర్యం, శ్వాస ఇబ్బందిగా మారడం లాంటి లక్షణాలు గుండె సమస్యను చెప్పకనే చెప్తూ ఉంటాయి. అయినా వాటిని వేరొక ఆరోగ్య సమస్యతో ముడిపెట్టేవాళ్లే ఎక్కువ.

'ఆరోగ్యంగానే ఉన్నాను కాబట్టి నాకు గుండె జబ్బు ఎందుకొస్తుంది?' అనే ధీమా కూడా అందర్లో ఉంటోంది. వ్యాధి నిర్ధారణ అయినప్పుడు, 'నిన్నటి వరకూ బాగానే ఉన్నాను, ఇంత హఠాత్తుగా గుండె దెబ్బతినడం ఏంటి?' అని ఆశ్చర్యపోయేవాళ్లూ ఉంటారు. కానీ గుండె జబ్బు ఎవరికైనా, ఎప్పుడైనా రావచ్చు. కాబట్టి 40 ఏళ్లు దాటిన ప్రతి ఒక్కరూ ఎలాంటి లక్షణాలతో పని లేకుండా, ఏడాదికోసారి గుండె పరీక్షలు చేయించుకోవాలి. ముప్పు ఎక్కువగా ఉన్నవాళ్లు 35 ఏళ్ల నుంచే అప్రమత్తంగా ఉండాలి. ఇసిజితోనే గుండెజబ్బును పసిగట్టే వీలుంది. కాబట్టి సరళమైన ఆ పరీక్షతో గుండె ఆరోగ్యాన్ని పరీక్షించుకోవడం అత్యవసరం.

### జాగ్రత్తలు తప్పనిసరి

ప్రతి ఒక్కరికీ గుండె జబ్బు ముప్పు ఉంటుంది.
ప్రధానంగా అందరూ ఈ విషయాన్ని గ్రహించాలి
ఛాతీలో ఎలాంటి అసౌకర్యం కలిగినా, అది ఏ కారణం వల్ల తలెత్తినా, గుండె జబ్బుగా, తీవ్రంగానే పరిగణించాలి
దురలవాట్లు, ఒత్తిడి, అస్తవ్యస్థ జీవనశైలి, ఆహారపుటలవాట్లు, కుటుంబ చరిత్ర... వీటితో గుండె దెబ్బతినక ముందే గుండెను క్షేమంగా ఉంచే అలవాట్లు ఏర్పరుచు కోవాలి
వారంలో కనీసం ఐదు రోజులు కనీసం గంట పాటైనా వ్యాయామం చేయాలి
సమతులాహారం తీసుకోవాలి
జవాబుతారీ భాగస్వామిని ఏర్పరుచుకుని, వ్యాయామ ప్రేరణ పొందాలి
40 ఏళ్లు దాటిన ప్రతి ఒక్కరూ ప్రతి ఏడాదీ ఆరోగ్య పరీక్షలు చేయించుకోవాలి
గుండెజబ్బుల ముప్పు ఉన్నవాళ్లు 35 ఏళ్ల నుంచే ఆరోగ్య పరీక్షలు మొదలుపెట్టాలి
మధుమేహం, అధిక రక్తపోటులను అదుపులో ఉంచుకోవాలి

### అధిక బరువు తగ్గించుకోవాలి

కుటుంబ చరిత్రలో గుండె జబ్బులున్నవారు, మిగతా వారితో పోలిస్తే ఐదు రెట్లు గుండెజబ్బుల ముప్పును కలిగి ఉంటారు. అధిక రక్తపోటు, మధుమేహం ఉన్నవాళ్లకు గుండె జబ్బుల ముప్పు ఎక్కువ. అలాగే మద్యపానం, ధూమపానం దురలవాట్లు ఉన్న వాళ్లకు కూడా గుండెజబ్బులొచ్చే అవకాశాలు ఎక్కువగా ఉంటాయి. అలాగే కొందరి కుటుంబాల్లో అధిక కొలెస్ట్రాల్ సమస్య ఉంటుంది. వీళ్లు కూడా అప్రమత్తంగా ఉండాలి.



---

# ప్రసవించిన సంక్షేమ హాస్టల్ విద్యార్థిని ?

**అర్ధరాత్రి వేల హాస్టల్లో**
**విద్యార్థినికి తీవ్ర కడుపునొప్పి**
**హాస్పిటల్ కి తరలించిన హాస్టల్ సిబ్బంది**
**హాస్పిటల్లో మగ బిడ్డకు జన్మనిచ్చిన**
**డిగ్రీ మొదటి సంవత్సరం విద్యార్థిని**
**తల్లిదండ్రులకు సమాచారం**
**అందించిన హాస్టల్ సిబ్బంది**
**లభ్యం కానీ శిశువు ఆచూకీ ?**



**నంద్యాల ప్రతినిధి, మే 4, (రిపబ్లిక్ న్యూస్):**

నంద్యాలలోని ఓ ప్రభుత్వ కళాశాల వసతి గృహంలో డిగ్రీ మొదటి సంవత్సరం చదువుతున్న ఓ విద్యార్థిని మగ బిడ్డకు జన్మనిచ్చినట్టు సమాచారం. వసతి గృహంలో ఉన్న ఆ విద్యార్థినికి అర్ధరాత్రి వేళ తీవ్రంగా కడుపునొప్పి రావడంతో హాస్టల్ సిబ్బంది హుటాహుటిన నంద్యాలలోని బొమ్మల సత్రం ఏరియాలో ఉన్న ఒక ప్రైవేట్ ఆస్పత్రికి తరలించారు. అయితే అక్కడ హాస్పిటల్ యాజమాన్యం ఆమెకు వైద్య పరీక్షలు చేసి ఏడు నెలల గర్భంతో ఉందని,అందులోనూ తీవ్ర నొప్పులతో ఉందని వెంటనే డెలివరీ చేయకపోతే ఆ బాలిక ప్రాణాలకే ప్రమాదమని చెప్పి వెంటనే డెలివరీ చేయించినట్లు తెలుస్తోంది. ఈ క్రమంలో ఆ బాలిక పండంటి మగ బిడ్డకు జన్మనిచ్చినట్లు ప్రచారం జరుగుతుంది. జరిగిన విషయాన్ని హాస్టల్ సిబ్బంది తల్లిదండ్రులకు చేరవేయడంతో వారు హాస్పిటల్ కి చేరుకొని డెలివరీ అయిన తమ కూతురిని ఇంటికి తీసుకెళ్లినట్లు సమాచారం. కానీ అప్పుడే జన్మించిన మగ శిశువును ఆ బాలికతో పాటు ఇంటికి తీసుకువెళ్లారా? లేక మధ్యలో ఎక్కడైనా వదిలేసి వెళ్లారా? అనేది ప్రశ్నార్థకంగా మారింది. అయితే రెండు రోజుల క్రితం జరిగిన ఈ విషయం ప్రస్తుతం నంద్యాలలో చర్చనీయాంశంగా మారింది. అయినప్పటికీ ఈ విషయంపై ఏ ఒక్క ప్రభుత్వ అధికారి నోరు మెదపకపోవడంతో ప్రభుత్వ వసతి గృహాల్లోనీ బాలికల పరిరక్షణపై ఆందోళన వ్యక్తమవుతుంది. ఇప్పటికే ఇలాంటి ఘటనలు నంద్యాల జిల్లా కేంద్రంలోనీ ప్రభుత్వ, ప్రైవేటు కళాశాలలో తరచు ఏదో ఒకచోట జరుగుతూనే ఉన్నాయి. అయినప్పటికీ అధికారులు ప్రభుత్వ వసతి గృహాల్లోని బాలికల పరిరక్షణ విషయంలో ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవడం లేదని ఆరోపణలు లేకపోలేదు. కాగా వసతి గృహంలోని విద్యార్థిని డెలివరీ విషయం బయటకు తెలియడంతో పలు శాఖల అధికారులు గుట్టుగా విచారణ సాగిస్తున్నట్లు సమాచారం. అయితే బొమ్మల సత్రం ఏరియాలోని పలు హాస్పిటల్ యాజమాన్యం మా హాస్పిటల్లో జరగలేదంటూ బుకాయించడం పలు అనుమానాలకు తావిస్తోంది. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా ఉన్నతాధికారులు సమగ్ర విచారణ జరిపి బాధ్యులపై తగు చర్యలు తీసుకోవాలని విద్యావంతులు డిమాండ్ చేస్తున్నారు.

---

# ప్రశాంతంగా ముగిసిన నీట్ -2025 పరీక్షలు

**జిల్లాలో 1,144 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరు**

**నంద్యాల ప్రతినిధి,మే 04, రిపబ్లిక్ న్యూస్:-**

జిల్లాలో నాలుగు పరీక్షా కేంద్రాల్లో ఆదివారం నిర్వహించిన నేషనల్ ఎలిజిబిలిటీ కమ్ ఎంట్రన్స్ టెస్టు (నీట్) పరీక్షలు ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ప్రశాంతంగా ముగిసినట్లు జిల్లా కలెక్టర్ జి రాజకుమారి ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. నీట్ పరీక్షలు మధ్యాహ్నం 2 నుంచి సాయంత్రం 5.00 గంటల వరకు కొనసాగింది. అయితే విద్యార్థులను 11 గంటల నుంచే పరీక్షా కేంద్రాల్లోకి అనుమతించారు. లోపలికి అనుమతించే క్రమంలో విద్యార్థినీ విద్యార్థులను క్షుణ్ణంగా పరిశీలించారు.జిల్లాలో మొత్తం 4 పరీక్ష కేంద్రాలు ఏర్పాటు చేశారు. అన్ని పరీక్షా కేంద్రాల్లో 1,176 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరుకావాల్సి ఉండగా ఇందులో 1,144 మంది హాజరు కాగా,మరో 32 మంది విద్యార్థులు పరీక్షకు గైర్హాజరయ్యారు.నంద్యాల పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల పరీక్షా కేంద్రంలో 360 మంది విద్యార్థులకు గాను 351 మంది, బస్టాండ్ సమీపంలో ఉన్న గవర్నమెంట్ గర్ల్స్ హై స్కూల్ పరీక్షా కేంద్రంలో 216 మంది విద్యార్థులకు గాను 211మంది, టేక్కే ప్రభుత్వ జూనియర్ కళాశాల పరీక్షా కేంద్రంలో 360 మంది విద్యార్థులకు గాను 351 మంది, ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల పరీక్షా కేంద్రంలో 240 మంది విద్యార్థులకు గాను 231 మంది విద్యార్థులు (97.27 శాతం) హాజరైనట్లు కలెక్టర్ తెలిపారు

---

# ఉపాధ్యాయురాలికి ఘనంగా వీడ్కోలు సన్మానం

**నంద్యాల మే 4( రిపబ్లిక్ న్యూస్) :**




సిరివెళ్ల మండలం గోవింద పల్లె గ్రామంలోని జడ్పీ పరిషత్ స్కూల్లో ఉపాధ్యాయురాలుగా పనిచేస్తున్న వి రాజేశ్వరమ్మ పదవి విరమణ చేసిన సందర్భంగా ఘనంగా సన్మాన కార్యక్రమం నిర్వహించారు .కోపరేటివ్ ఫంక్షన్ హాల్ లో ఆదివారం జరిగిన సన్మాన కార్యక్రమంలో జడ్పీ హైస్కూల్ విద్యార్థులు సిబ్బంది రిటైర్డ్ ఎస్ ఎల్ సుబ్బారావు రాజేశ్వరమ్మ దంపతులను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత 42 సంవత్సరాలుగా ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులను తీర్చిదిద్దడంలో ఉపాధ్యాయురాలుగా రాజేశ్వరమ్మ సేవలు చిరస్మరణీయమని కొనియాడారు .ఈ కార్యక్రమంలో శ్రీ వాసవి యువసేన సేవా సమితి వ్యవస్థాపక అధ్యక్షులు ప్రముఖ బిల్డర్ పబ్బతి వేణుగోపాల్ విద్యాశాఖ అధికారులు పాల్గొన్నారు.

ప్రజా దిన పత్రిక రిపబ్లిక్
ప్రతి అక్షరం ప్రజల కోసం
9948814188,
9985876888
ప్రకటన
ప్రజా సమస్యల పై అనునిత్యం ప్రజా గళాన్ని అక్షర సత్యాలతో కూడిన
సంచలన వరుస కథనాలను అందిస్తూ దూసుకెళ్తున్న
ప్రజా రిపబ్లిక్ దినపత్రికకు రెండు తెలుగు రాష్ట్రాలలో
తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ జిల్లాలలో, నియోజకవర్గాలలో
స్టాప్ రిపోర్టర్లు, పాత్రికేయులు, మండలాల నందు పాత్రికేయులు కావలెను.
ప్రజల పక్షాన నిలుస్తూ సమస్యల పరిష్కారానికి అక్షర పోరాటం
చేయడానికి మాతో కలిసి పని చేసేందుకు ఆసక్తి గల అభ్యర్థులు
కర్నూలు మరియు నంద్యాలలోని మా కార్యాలయముల
నందు లేదా ఫోన్ నెంబర్లకు సంప్రదించగలరు.
ప్రజా రిపబ్లిక్ దినపత్రిక కార్యాలయం, షాప్ నెం: 26, మొదటి అంతస్తు, శ్రీనివాస కాంప్లెక్స్, శ్రీనిధి టిఫిన్ సెంటర్ ఎదురుగా, నంద్యాల - 518501
డోర్ నెం:46/181/బి-1, మనోజ్ టాలెంట్ స్కూల్ దగ్గర, బుధవార పేట, కర్నూలు - 518001
బొజ్జ నాగేంద్ర
ఎడిటర్ & మేనేజింగ్ డైరెక్టర్

printed and published by B.Nagendra on behalf of m/s bojja publications # 14-73, Nelliveedhi, Nandyal District, Nadyal printed at Shop No:26, Sri Nidhi Tiffen Centere Opp, Srinivasa Complex, Nandyal (Dist) AP. pin-code - 518501. EDITOR: BOJJANAGENDRA, RNI No: RNI No:/2023/87888 Phone No: +91 99488 14188, Email id: prajarepublic@gmali.com